

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 11, సెప్టెంబర్ 2026 16 పేజీలు



2లో

మట్టి వినాయకులనే పూజించాలి



మూగబోయిన యంత్రాలు..

పేరుకు పోయిన నిలువలు...

బాయిల్డ్ రైస్ తీసుకోవాలంటున్న మిల్లర్లు

పేరుకుపోతున్న రెండు సీజన్ల ధాన్యం నిల్వలు

ఎఫ్‌సీఐ తీరుతో రైతుల పై ప్రత్యక్ష ప్రభావం

కొనసాగుతున్న రైస్ మిల్లుల నిరవధిక బంద్

కలెక్టరేట్ ముందు నేడు మిల్లర్ల మహా ధర్నా

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త :

రైతుల నుంచి సేకరించిన యాసంగి, గత వర్షాకాలం సీజన్ వరి ధాన్యం మిల్లులకు చేరింది. కానీ మిల్లింగ్ మాత్రం నిలిచిపోయింది. యాసంగి ధాన్యాన్ని బాయిల్డ్ బియ్యంగా మార్చాల్సిన పరిస్థితి ఉండగా, ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐ స్వీకరించేందుకు అనుమతించకపోవడంతో, రా రైస్ గానే తీసుకుంటామని చెప్పడంతో, రైస్ మిల్లర్ లు మిల్లింగ్‌కు బ్రేక్ వేశారు. జిల్లాలోని పలు రైస్ మిల్లులలో యంత్రాలు మూగబోయాయి. ధాన్యం నిల్వలు పేరుకుపోతుండగా, మరోవైపు మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఏం చేయాలన్న ప్రశ్న మిల్లర్ లను వేధిస్తోంది.

2లో

నేర నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత..



శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి

జాతీయ మెగా లోక్ ఆధాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించా: ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాల పరిస్థితి, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్లు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల నిర్వహణ, ట్రాఫిక్ అమలు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రత, గణేష్ నవరాత్రి ఉత్సవాలు తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

2లో

ఫుడ్ కాదు పాయిజన్...

- పలు హోటల్‌లలో కల్తీ పదార్థాలు
- వంట గదులలో పురుగులు, బొద్దింకలు
- ఆహార భద్రత కమిషన్ ఆకస్మిక తనిఖీలు
- అనుమతులేని హోటల్‌ల స్పాట్
- సీజ్ నిబంధనల ఉల్లంఘినకు నోటీసుల జారీ

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా హోటల్ లలో ఇష్టారాజ్యంగా అపరిశుభ్రం, కల్తీ రాజ్యమేలుతోంది. ఆహార తయారీ సంస్థలో తయారయ్యే స్వీట్లు కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లోని పలు స్వీట్ షాపులు, బేకరీలకు సరఫరా చేయబడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి నేతృత్వంలో జిల్లాలోని పలు ఆహార వ్యాపార సంస్థలపై ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడ్డాయి.



2లో

నేర నియంత్రణ ప్రతి ఒక్కరు బాధ్యత

శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి

జాతీయ మెగా లోక్ ఆధాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాల పరిస్థితి, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్లు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల నిర్వహణ, ట్రాఫిక్ అమలు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రత, గణేష్ నవరాత్రి ఉత్సవాలు తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో నేరాల నియంత్రణ, విచారణా వ్యవస్థను వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం ,ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో పెంచేలా కృషి చేయాలి అన్నారు. మహిళా భద్రత, మత్తుపదార్థాల నివారణ , చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్‌లో విజబుల్ పోలీసింగ్ పెంచాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పనిచేయాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో భాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి.ఈ నెల 14 వ తేదీన ప్రారంభంకానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. డయల్ 112 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు. గణేష్ శోభయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పటిష్టమైన పోలీసులతో బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ తరచూ గొడవలకు పాల్పడే వారిని సంబంధిత తాసిల్దార్లు ముందు బైండోవర్ చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈసమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ రాములు,ఇన్‌స్పెక్టర్లు, సుధాకర్,సురేష్ బాబు ,లక్ష్మీ నారాయణ,శ్రీనివాస్, కరుణాకర్,రాజ్ కుమార్,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వేణు, సైదులు,ఎస్.ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మట్టి వినాయకులనే పూజించాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

పర్యావరణహితంగా ఉత్సవాలు నిర్వహించాలని ఎస్పీ పిలుపు

కలెక్టరేట్‌లో ఉచిత విగ్రహాల పంపిణీ ప్రారంభం

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త: జలవనరులు, ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి.గితే పిలుపునిచ్చారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీని, ప్రచార పోస్టర్లను వారు ప్రారంభించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ) విగ్రహాలను విడనాడి, సహజసిద్ధమైన మట్టి విగ్రహాలతో



ఉంచుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరిగితే నీటిని వాడకూడదని సూచించారు. పెద్ద మండపాల వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు కాపలా ఉండాలన్నారు. దొంగతనాలు, అనుమానాస్పద కదలికలను అరికట్టేందుకు ప్రతీ మండపం వద్ద సీసీటీవీ కెమెరాలను అమర్చడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణ: అత్యవసర వాహనాలైన అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ల రాకపోకలకు ఆటంకం కలగకుండా రోడ్డుకు ఒకవైపు మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను వేర్వేరుగా ఏర్పాటు చేసి బారికేడింగ్ నిర్వహించాలని సూచించారు. డీజేలపై నిషేధం: ఉత్సవాల్లో డీజేల వాడకంపై పూర్తి నిషేధం ఉందని సీపీ తేల్చి చెప్పారు. నిబంధనల ప్రకారం గరిష్టంగా రెండు సాధారణ సౌండ్ బాక్సులకు మాత్రమే అనుమతి ఉందన్నారు. కేవలం భక్తి గీతాలు మాత్రమే ప్రసారం చేయాలని, వివాదాస్పద లేదా రెచ్చగొట్టే పాటలు, వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల భద్రత వర్షపు ముందస్తు చర్యలు: మండపాల వద్ద రద్దీ సమయంలో మహిళల భద్రత కోసం షీ టీమ్స్, మహిళా కానిస్టేబుళ్లతో గట్టి నిఘా ఉంటుందన్నారు. సెప్టెంబర్ 16 తర్వాత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, వాటర్‌ప్రూఫ్ ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనం సోషల్ మీడియా నిఘా: నిమజ్జన మార్గాలు, సమయాల్లో ఆఖరి నిమిషంలో మార్పులు చేయకూడదన్నారు. నిమజ్జన వాహనాల డ్రైవర్లు మద్యం సేవించకుండా నిర్వాహకులు పర్యవేక్షించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దని, ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే ఖిడయల్ 100/112ఖి ద్వారా పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, సతీష్, యాదగిరిస్వామి, ఉత్సవ సమితి అధ్యక్షులు కె. మహేశ్వర్, పండితులు శ్రీనివాస శర్మ, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ప్రముఖ్ రాధాకృష్ణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు స్వరూప, కార్యదర్శి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణతోనే గణేష్ ఉత్సవాల నిర్వహణ: కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

మార్గదర్శకాల పోస్టర్ విడుదల చేసిన పోలీస్ కమిషనర్

డిజెలపై పూర్తి నిషేధం, నిబంధనలు దాటితే కఠిన చర్యలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణతోనే గణేష్ ఉత్సవాల విజయవంతమైన నిర్వహణ సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు. రాబోయే వినాయక చవితి, నిమజ్జన ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంత, భక్తిశ్రద్ధల వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అస్ర కన్వెన్షన్ హాలులో గురువారం గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సీపీ గౌష్ ఆలం ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన కీలక మార్గదర్శకాల పోస్టర్‌ను స్థానిక పోలీసు అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణలో పోలీసులు జారీ చేసిన నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని ఆదేశించారు.

కీలక మార్గదర్శకాలు:

మండపాల ఏర్పాటు: వివాదాస్పద ప్రాంతాల్లో మండపాల ఏర్పాటుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. నూతన మండపాల ఏర్పాటు కోసం ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ఎస్.హెచ్.ఓ క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఒకే కాలనీలో పోటీగా మండపాలు ఏర్పాటు చేసి గొడవలకు తావివ్వకూడదన్నారు. భద్రత సీసీటీవీలు: ప్రతి మండపం వద్ద డ్రై కెమికల్ పౌడర్, ఫైర్ ఎక్స్‌స్టింగ్యుషర్లు, ఇసుక బకెట్లు సిద్ధంగా



మూగబోయిన యంత్రాలు.. పేరుకుపోయిన నిలువలు...

బాయిల్డ్ రైస్ తీసుకోవాలంటున్న మిల్లర్ లు

పేరుకుపోతున్న రెండు సీజన్ ల ధాన్యం నిల్వలు

ఎఫ్‌సీఐ తీరుతో రైతుల పై ప్రత్యక్ష ప్రభావం

కొనసాగుతున్న రైస్ మిల్లుల నిరవధిక బంద్

కలెక్టరేట్ ముందు నేడు మిల్లర్ ల మహా ధర్నా

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త :

రైతుల నుంచి సేకరించిన యాసంగి, గత వర్షాకాలం సీజన్ వరి ధాన్యం మిల్లులకు చేరింది. కానీ మిల్లింగ్ మాత్రం నిలిచిపోయింది. యాసంగి ధాన్యాన్ని బాయిల్డ్ బియ్యంగా మార్చాల్సిన పరిస్థితి ఉండగా, ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐ స్వీకరించేందుకు అనుమతించకపోవడంతో, రా రైస్ గానే తీసుకుంటామని చెప్పడంతో, రైస్ మిల్లర్ లు మిల్లింగ్‌కు బ్రేక్ వేశారు. జిల్లాలోని పలు రైస్ మిల్లులలో యంత్రాలు మూగబోయాయి. ధాన్యం నిల్వలు పేరుకుపోతుండగా, మరోవైపు మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఏం చేయాలన్న ప్రశ్న మిల్లర్ లను వేధిస్తోంది.

బాయిల్డ్ రైస్ తీసుకోవాలంటున్న మిల్లర్‌లు..

యాసంగి సీజన్‌లో వచ్చే ధాన్యంలో బాయిల్డ్ రైస్‌కు అనుకూలమైన రకాలు అధికంగా ఉంటాయి. యాసంగి ధాన్యాన్ని మిల్లింగ్ చేసిన సందర్భంలో నూక ఎక్కువగా వచ్చి, 40 శాతానికి పైగా బియ్యం విరిగిపోయే అవకాశం ఉన్నందున మిల్లర్ లు ఆ ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా మార్చుతారు. తద్వారా సాధారణ రా రైస్ కంటే బాయిల్డ్ బియ్యంగా మిల్లింగ్ చేయడం తప్పనిసరి అవుతోంది. ఈ ధాన్యాన్ని అక్టోబర్ 31 వరకు ఎఫ్‌సీఐకి అప్పగించాల్సి ఉండగా, గత 40 రోజుల నుండి బియ్యం తీసుకోవడానికి నిరాకరిస్తోంది. బాయిల్డ్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి ఇవ్వడానికి అంగీకారం లేకపోవడంతో మిల్లింగ్ చేస్తే ఆ బియ్యం ఎక్కడికి తరలించాలనే సమస్య మిల్లర్ లకు తలెత్తుతోంది.

పేరుకుపోతున్న రెండు సీజన్‌ల ధాన్యం నిల్వలు..

జిల్లాలో ప్రస్తుతం యాసంగి సీజన్ కు సంబంధించిన రెండున్నర లక్షల మెట్రిక్ టన్నులు, గత వర్షా కాలానికి సంబంధించిన లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువలు మిల్లులలో ఉన్నాయి. మిల్లర్లు పాటిస్తున్న బంద్ వల్ల మిల్లింగ్ నిలిపివేయడంతో మిల్లులలో ధాన్యం నిల్వలు మరింత పెరుగుతున్నాయి. గోదాములో స్థలం సరిపోకపోతే బయట నిల్వ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ధాన్యం రక్షణ, నిర్వహణ, రవాణా వంటి అంశాలు అదనపు భారంగా మారుతున్నాయి. సమస్య ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ధాన్యం నిల్వలకు మరింత ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని మిల్లింగ్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఎఫ్‌సీఐ తీరుతో రైతుల పై ప్రత్యక్ష ప్రభావం.....

మిల్లింగ్ ప్రక్రియకు ఆటంకం ఏర్పడితే దాని ప్రభావం రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోళ్లపైనా పడే అవకాశం ఉంది. మిల్లులకు ధాన్యం తరలింపు మందగిస్తే కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పెరిగే పరిస్థితి ఏర్పడుతుంది. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని రైతుల నుండి డిమాండ్ లు వినిపిస్తున్నాయి.

కొనసాగుతున్న రైస్ మిల్లుల నిరవధిక బంద్..

మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించలేని పరిస్థితిలో యంత్రాలు నడిపి మరింత బియ్యాన్ని తయారు చేయడం ఎందుకనే ప్రశ్న మిల్లర్ల నుంచి వస్తోంది. ఇప్పటికే మిల్లుల్లో ధాన్యం, బియ్యం నిల్వలు ఉండటంతో కొత్తగా మిల్లింగ్ చేయడానికి స్థలం లేకుండా పోతోందని మిల్లుల నిర్వాహకులు చెబుతున్నారు. యాసంగి ధాన్యం మిల్లింగ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, ఎఫ్‌సీఐ మధ్య స్పష్టత రావాల్సి ఉందని మిల్లర్లు పేర్కొంటున్నారు. బాయిల్డ్ బియ్యం స్వీకరణపై ఎఫ్‌సీఐ నుంచి స్పష్టమైన అనుమతి వస్తేనే మిల్లింగ్‌ను పూర్తి స్థాయిలో కొనసాగించగలమని చెబుతున్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరసనగా జిల్లాలోని 130 రైస్ మిల్లులు బంద్ లో పాల్గొంటున్నాయి.

కలెక్టరేట్ ముందు నేడు మిల్లర్ ల మహా ధర్నా....

సమస్యపై ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకుని కేంద్రంతో చర్చించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ రైస్ మిల్లర్ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసేందుకు పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో మిల్లుల యజమానులతో పాటు రైస్ మిల్లులలో పనిచేసే సిబ్బంది, హమాలీలు, ఇతర కార్మికులు పాల్గొననున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వం మిల్లులపై అధికారికంగా తీసుకునే చర్యలను నిలిపివేయాలని, కేసులు నమోదు చేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు రైస్ మిల్లుల బంద్ కొనసాగిస్తామని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రకటించారు.

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా

చొప్పదండి పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ అడిషనల్ డిప్యూటీ కమీషనర్ వెంకట రమణ



చొప్పదండి,ప్రభాతవార్త:కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీసు స్టేషన్ ను గురువారం కరీంనగర్ పోలీస్ అడిషనల్ డిప్యూటీ కమీషనర్(అడ్మిన్) ఐ సి (ఎల్ ఒ) పి. వెంకట రమణ వార్షిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన అడిషనల్ డి సి పి కు సి ఐ ప్రదీప్ కుమార్, స్టేషన్ ఎస్సై నరేశ్ రెడ్డి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించబడిన విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్ లో పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు టెక్నాలజీ వినియోగంలో భాగంగా ఉపయోగించే అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలన్నారు. పోలీస్ స్టేషన్ కి కేటాయించబడిన పరికరాలను, చొప్పదండి పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను (జి పి ఒ) కేటాయించాలని సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాబోవు వినాయక చవితి ఉత్సవాల గురించి ప్రసంగించారు. విగ్రహాలు ఏర్పాటు చేసే వారు ముందస్తు అనుమతి తీసుకోవాలని, విగ్రహాల వద్ద అనుక్షణం వాలంటీర్లు అందుబాటులో ఉండాలని కోరారు. వినాయకుడి ఆగమనం నిమజ్జనం సందర్భంగా డీజేలు ఏర్పాటు చేయడం, అధిక శబ్దంతో సంగీతం వినిపించడం, బాణసంచా కాల్చడం అనుమతి లేదని అన్నారు. కావున ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతియుతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయకుడి ఆగమన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతలను కాపాడేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దూరమైన భర్త.. భారమైన బతుకు

అప్పుల బాధతో కొడుకుతో కలిసి బావిలో దూకిన తల్లి

తల్లి మృతదేహం లభ్యం.. కుమారుడి కోసం గాలింపు

మల్యాలలో విషాద ఛాయలు



మల్యాల, ప్రభాతవార్త: కుటుంబాన్ని పోషించే భర్త దూరమయ్యాడు.. ఇంటి బాధ్యతంతా ఆమెపైనే పడింది.. ఆర్థిక ఇబ్బందులు రోజురోజుకూ పెరిగాయి.. అప్పుల భారం భరించలేక చివరకు ఆ తల్లి తీసుకున్న నిర్ణయం ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. తన ఏడేళ్ల కుమారుడితో కలిసి బావిలో దూకి మహిళ ఆత్మహత్యకు పాల్పడిన హృదయ విదారక ఘటన గురువారం మల్యాలలో చోటుచేసుకుంది. మల్యాలకు చెందిన గుండేటి కవిత (35), దశరథం (39) దంపతులకు నిక్లేష్ (9), శశాంక్ (7) ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా దశరథం పనిపాటలు లేక మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా ఉండేవాడని స్థానికులు తెలిపారు. సుమారు పది నెలల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి బొంబాయికి వెళ్లినట్లు తెలిసింది. దీంతో కుటుంబ పోషణ బాధ్యత పూర్తిగా కవితపైనే పడింది.భర్త దూరంగా ఉండటం.. ఇంటి ఖర్చులు.. ఆర్థిక ఇబ్బందులు.. అప్పుల భారం.. ఇలా సమస్యలు ఒక్కొక్కటిగా చుట్టుముట్టడంతో ఆమె తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున తన చిన్న కుమారుడు శశాంక్ (7)ను వెంటబెట్టుకుని ముత్యంపేట శివారులోని పురాతన చెరకు బావి వద్దకు వెళ్లింది.

అమ్మ చేయి పట్టుకుని నడవాల్సిన వయసులోనే.. ఆ తల్లితో కలిసి బావిలోకి వెళ్లిన ఏడేళ్ల బాలుడి ఆచూకీ కోసం కొనసాగుతున్న గాలింపు స్థానికులను కలచివేసింది. కుటుంబాన్ని నిలబెట్టాల్సిన భుజాలపై పడిన ఆర్థిక భారం ఓ తల్లిని ఎంతటి విషాద నిర్ణయం వైపు నెట్టిందో ఈ ఘటన కళ్లకు కట్టినట్లు చూపించింది. ఘటనతో మల్యాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

చివరి మాటగా సోదరుడికి ఫోన్

బావిలో దూకే ముందు కవిత తన సోదరుడు కొమురయ్యకు ఫోన్ చేసినట్లు సమాచారం. తాను చనిపోతున్నానని చెప్పి ఫోన్ పెట్టినట్లు తెలిసింది. అనంతరం చెప్పులు, సెల్‌ఫోన్‌ను బావి వద్దే ఉంచి కుమారుడితో కలిసి బావిలో దూకినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కవిత, బాలుడు కనిపించకపోవడంతో స్థానికులు అనుమానించి బావి వద్దకు వెళ్లారు. అక్కడ ఆమె చెప్పులు, సెల్‌ఫోన్ కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మల్యాల సీఐ రాజ్‌కుమార్, ఎస్సై సందీప్ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

తల్లి మృతదేహం వెలికితీత



ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్ల సహాయంతో బావిలో గాలింపు చేపట్టారు. కొద్దిసేపటి తర్వాత కవిత మృతదేహాన్ని వెలికితీశారు. అయితే ఆమె కుమారుడు శశాంక్ ఆచూకీ మాత్రం లభించలేదు. బాలుడి కోసం బావిలో గాలింపు కొనసాగించారు. సమీపంలోని ఇతర బావుల్లోనూ గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

పెద్దపల్లి, ప్రభాతవార్త: జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. పెద్దపల్లి కోర్టులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడారు. ఈ నెల 12న పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టులలో వివిధ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ కేసులు, మోటార్ వాహన యాక్సిడెంట్ కేసులు, అన్ని భూవివాద కేసులు, బ్యాంకు కేసులు తదితర పెండింగ్ కేసులను పరిష్కరించుకోవచ్చని పేర్కొ న్నారు. లోక్ అదాలత్ ద్వారా త్వరిత పరిష్కారంతో అప్పీలు లేని తీర్పును పొంది, సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా న్యాయ మర్తి కె.స్వప్నారాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్, కోర్టు సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

మైనర్ బాలికపై లైంగిక వేధింపులు.

నిందితుడు పై పోక్సో కేసు నమోదు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి మండలంలోని ఓ గ్రామంలో ప్రైవేట్ పాఠశాల నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు అదే పాఠశాలలో చదువుతున్న మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకోగా గురువారం పోలీసులు నిందితుడుపై ఫోక్సో, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొంతకాలం నుండి ప్రైవేట్ పాఠశాలను నడుపుతున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అదే పాఠశాలలో చదువుతున్న ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి, లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. జరిగిన విషయాన్ని సదరు బాలిక తమ కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఆమె తల్లిదండ్రులు బుధవారం పాఠశాలకు చేరుకుని ప్రధానోపాధ్యాయుడిని నిలదీసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.దాంతో జగిత్యాల డి.ఎస్.పి పురుషోత్తం రెడ్డి, సీఐ రాం నరసింహారెడ్డి, ఎస్సై సధాకర్ లు విచారణలో భాగంగా గ్రామానికి వెళ్లి,బాలిక చదువుతున్న పాఠశాలను గురువారం సందర్శించి విచారణ చేపట్టారు.అనంతరం సదరు ప్రధానోపాధ్యాయుడిపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

నేరాలు-దారుణాలు



ఆహార భద్రతలో రాజీ పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి

జిల్లాలోని హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఆహార భద్రతలో రాజీ పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లాలో ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, ఆహార తయారీ కేంద్రాలు, ఇతర ఆహార వ్యాపార సంస్థల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఆహార భద్రతా నిబంధనలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆహార పదార్థాలు తయారు చేసే ప్రాంతాలు, వంటగదు లు, పాత్రలు, యంత్రాలను శుభ్రంగా ఉంచాలని, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ముడి పదార్థాలు, తయారైన ఆహారా న్ని విడివిడిగా నిల్వ చేయాలని, గడువు ముగిసిన లేదా ఫంగస్ పట్టిన ఆహారాన్ని విక్రయించకూడదని స్పష్టం చేశారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఎలాంటి ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ లేకుండా, పరిశుభ్రత పాటించకుండా, ఫంగస్ పట్టిన బ్రెడ్ విక్రయానికి ఉంచిన ఒక బేకరీని గుర్తించి మూసివేశామని వెల్లడించారు. వ్యాపారులు అంతర్గతంగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



దళితులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడి కార్యక్రమానికి రెండు రోజుల క్రితం దళితులు దప్పు చప్పుళ్లతో తరలి వెళ్లారు. అయితే మరుసటి రోజు ఫామ్‌హౌస్ పరిసరాలను పసుపు నీటితో శుద్ధి చేయడం దళితులను అవమానించడమేనని దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనికి నిరసనగా శుక్రవారం స్థానిక ఎస్ఐ ఉపేంద్రాచారికి దళిత మండలాధ్యక్షుడు బిగుల్ల విజయ్ ఫిర్యాదు అందజేశారు. దళితులను కించపరిచేలా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్ఐని విజ్ఞప్తి చేశారు.

నమిలికొండలో పోషణ మాసం కార్యక్రమం



కొడిమ్యాల, ప్రభాతవార్త: పోషకాహార ప్రాధాన్యతను ప్రజలకు వివరించేందుకు కొడిమ్యాల మండలంలోని నమిలికొండ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సుధారాణి పోషణ్ మాసం ప్రాముఖ్యతను వివరించారు. చిన్నా రులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహ ణలో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సమిష్టి బాధ్యతతో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం చిన్నారుల కు అన్నప్రా సన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మాణంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని త్వరలో ప్రారంభం చేయాలి : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

కోరుట్ల, ప్రభాతవార్త : గురువారం కోరుట్ల పట్టణం లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ఫారాల్లో నమోదైన వివరాల్లో తప్పులను ఎలా సరిచేస్తున్నారు, ఇప్పటివరకు ఎంతమంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు, ఇంకా ఎన్ని నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎన్ని కేసుల్లో సవరణలు పూర్తయ్యాయి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలో ఇంటిపేరు, ఓటరు పేరు, ఫొటో తదితర వివరాల్లో తేడాలు ఉన్నట్లయితే వాటిని నిబంధనల ప్రకారం సరిచేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితాలో అర్హత కలిగిన వారి పేర్లు తొలగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఫొటోల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేయడంతో పాటు, పేరు లేదా ఇంటిపేరులో మార్పులు అవసరమైతే సంబంధిత ఆధారాలను పరిశీలించి సవరణలు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసుల వివరాలను తెలుసుకున్నారు. నోటీసులు జారీ చేసిన అనంతరం సంబంధిత ఓటర్లకు విచారణ (హియరింగ్) నిర్వహిస్తున్నారా, ప్రతిరోజూ ఎంతమంది విచారణకు హాజరవుతున్నారు, వారి స్పందన ఎలా ఉందనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విచారణకు ఓటర్లు హాజరవుతున్న తీరు, ప్రజల



స్పందనపై అధికారులు వివరించారు. విచారణ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరవుతున్నారని తెలిపారు. అనంతరం కోరుట్ల లో నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులను పరిశీలించి నిర్మాణ పనులను దాదాపు పూర్తి అయ్యాయని ప్రారంభానికి కావలసిన పనులు వేగవంతం చేసి భవనాన్ని త్వరలో ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, జిల్లా వైద్య అధికారి సుజాత, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపిడివో, వైద్యులు, సూపర్ వైజర్ లు, బిఎల్వో లు, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించాలి- బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

భీమారం, ప్రభాతవార్త : ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భీమారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు నాగం శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కార్యవర్గ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ప్రధాన బలమని, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి బూత్‌ను బలోపేతం చేస్తూ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.



కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ దశరథం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కరేడ్ల మధుకర్, సిరికొండ శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి, మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, సీనియర్ నాయకులు జగన్ రెడ్డి, సత్యనారాయణ, మండల పదాధికారులు, ప్రజాప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ సేవలను నియోగించుకోండి...

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలో ఈఎస్ఐ సేవలు అందుబాటులోకి రానున్నాయని కావున కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరూ ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగారావు తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్ల పట్టణంలో వెటర్నరీ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఫిల్టర్ బెడ్ నూతన మున్సిపల్ భవన నిర్మాణం, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ కూడా ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, పాల్గొన్నారు.



ఘనంగా అన్నప్రసాద వితరణ సేవ

కోరుట్ల, ప్రభాతవార్త : సనాతన ధర్మ ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయం, పద్మశాలి సంఘం ఆవరణలో గురువారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు శ్రీధర్ శర్మ వైదిక నిర్వహణలో ముందుగా సామూహిక గోపూజ, అన్నపూర్ణ మాత పూజ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వనపర్తి చంద్ర మోహన్, కన్వీనర్ గంప శివ కుమార్, ట్రెజరర్ మంచాల రమేష్ , శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయ కమిటీ అధ్యక్షులు జిల్లా ధనుంజయ్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, ఆడెపు నరేష్, రుద్ర సుధాకర్, అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ సభ్యులు మంచాల రాజలింగం, అందె శివ ప్రసాద్, శ్రీపతి రమేష్,కట్కం రంజిత్, పల్లెర్ల మహేందర్, కంటం సదాశివ, కొండ బత్తిని అనంత క్రిష్ణ ప్రసాద్,ఆధ్యాత్మిక సేవకులు రాచమడుగు శ్రీనివాస్ రావ్, అడువాల ప్రభాకర్, సంపేట మల్లయ్య,ఎలిమిల్ల రాం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త : తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసంత తిరుమల, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ టి.అరుణ్ కుమార్, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్, వార్డు కౌన్సిలర్స్, రజక కుల సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



అప్పుల బాధతో వ్యాపారి బషీర్ మృతి



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలో గత 25 సంవత్సరాల నుండి మామిడి వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న బషీర్ బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. కుటుంబ సభ్యులు, మామిడి వ్యాపారులు తెలిపిన వివరాల ప్రకారం బషీర్ గత 5 సంవత్సరాల నుండి మామిడి వ్యాపారంలో లాభాలు లేక అప్పులు పెరిగి ఒత్తిడికి గురయ్యాడని తెలిపారు. ఇటీవలే ఓ బ్యాంకు లో తన ఇంటిపైన లోన్ తీసుకున్నాడని ఆ బ్యాంకు వారు బషీర్ ను డబ్బులు కట్టాలని ఒత్తిడి చేయడంతో డబ్బులు కట్టెపరిస్థితి లేక పోవడంతో ఆ బ్యాంకు వారు బషీర్ ఇంటిని జప్తు చేసుకున్నారని తెలిపారు. అప్పుల బాధతో ఇంటిని కూడా కోల్పోయానని మనస్థాపనతో అనారోగ్యపాల య్యాడు. వారం రోజుల క్రితం గుండెనొప్పి రావడంతో కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుని వచ్చాడని తెలిపారు. బుధవారం రాత్రి సమయంలో మరోసారి గుండె నొప్పి అంటూ హఠాత్తుగా మృతి చెందాడని తోటి వ్యాపారులు తెలిపారు. బషీర్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుట్ల మామిడి వ్యాపారుల సంఘం సభ్యులు కోరారు.



విద్యుత్ వాహనాలపై పరిశోధన డాక్టరేట్ పట్టా..

మేడిపల్లి, ప్రభాతవార్త : మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన డా. సుదబోయిన వెంకటేష్ గౌడ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. ఉస్మానియావిశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (స్వయంప్రతిపత్తి) ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధన పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగిన కాన్వొకేషన్‌లో పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అధ్యాపకులు, గ్రామస్థులు పలువురు డా. వెంకటేష్‌ను అభినందించారు. ఆయన సాధించిన విజయం యువతకు, ముఖ్యంగా ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో ముందుకు సాగుతున్న విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

రైతుల కష్టాలపై బిజెపి మహాధర్నా



మేడిపల్లి, ప్రభాతవార్త : బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు పడుతున్న కష్టాలపై మహాధర్న కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతుల కి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా ప్రస్తుత కాలం లో వ్యవసాయ రంగానికి కరెంటు కోతలతో రైతన్న నడ్డి విరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ,పార్లమెంటు కో కన్వీనర్ క్యాతం దశరథరెడ్డి రాజన్న, సిరిసిల్ల జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్, సిరికొండ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఎన్ రెడ్డి గారు, కాటిపల్లి జగన్ రెడ్డి, లింగారెడ్డి గారు, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు తౌటి తిరుపతిరెడ్డి, మామిడి ధర్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోష్కి మధు, దొంగ రాజు మోర్చాల మండల అధ్యక్షులు మేధారి శ్యామ్, దాసరి రఘు,రాచర్ల హన్మాండ్లు, సీనియర్ నాయకులు తొగరి లక్ష్మీపతి, మేకల రాజు,చంద రమేష్, బోయిని రఘు, హనుమంతచారి, అదే రమేష్, శ్రీగాది రత్నాకారచారి,రాకేష్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

గ్రామాల్లో పారదర్శక పాలన కోసం

ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ అత్యంత కీలకం

సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు సమన్వయంతో ముందుకు సాగాలి : ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్



పెద్దపల్లి, ప్రభాతవార్త: గ్రామపంచాయతీల్లో అవినీతికి అడ్డుకట్ట వేస్తూ పారదర్శక పాలన అందించడంలో ఉపసర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని, అందుకే వారి చెక్ పవర్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించాలని ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు ఇద్దరూ ఒకరికొకరు సహకరించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా కొందరు సర్పంచ్‌లు ఉద్దేశపూర్వకంగా ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను తొలగించాలని కలెక్టర్లకు వినతులు ఇవ్వడం సరికాదని తప్పుబట్టారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు జరిగేటప్పుడు ఉపసర్పంచ్‌లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని గుర్తుచేశారు. గత కాలంలో ఉపసర్పంచ్‌లకు రావాల్సిన గౌరవ వేతనం, నిర్దిష్ట విధులు, అధికారాల గురించి ఎక్కడా గళం ఎత్తని వారు, ఇప్పుడు కేవలం చెక్ పవర్‌ను లాక్కోవాలని చూడటం దారుణమన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, చెక్ పవర్ సాధన కోసం తమ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత కోసం చెక్ పవర్ ఎంతగానో దోహదపడుతుందని, అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ న్యాయపోరాటానికి ప్రభుత్వం సానుకూల స్పందన ఇస్తుందని నమ్ముతున్నామని, మీడియా మిత్రులు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్‌ల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు జంగా అనిల్, రాష్ట్ర కార్యదర్శి ఎరుకల పల్లవి, జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు పంబాల రాజు, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు వడ్నాల శ్రీను, అంతర్గాం మండల అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్, పాలకుర్తి మండల అధ్యక్షురాలు వడ్నాల జ్యోతి రాజు, ఎలిగేడు మండల అధ్యక్షుడు శివకృష్ణ, ధర్మారం మండల అధ్యక్షుడు బోనగిరి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్, డీపీఓకు పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల వినతి

జూలపల్లి,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా 13 మంది,మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న 38 మంది సిబ్బంది తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గతంలో తమకు నెలకు రూ.22,750 వేతనం చెల్లించేవారని,ప్రస్తుతం రూ.19,500కు వేతనం తగ్గించడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.వేతనాన్ని తిరిగి రూ.22,750కు పెంచాలని కోరారు.అలాగే తమకు గత రెండు నెలలుగా జీతాలు చెల్లించలేదని,దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో ఇంటి అద్దెలు, పిల్లల చదువులు,ఈఎంఐలు,నిత్యావసర ఖర్చులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ సమస్యలపై ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.వేతన బకాయిలను వెంటనే చెల్లించి, గతంలో ఉన్న రూ.22,750 వేతనాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 10, 2026 నుంచి తమకు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవడం, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు.

బెల్‌ఆఫ్‌ఆర్మ్స్‌ను ఆకస్మికంగా తనిఖీ



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ బెల్ ఆఫ్ ఆర్మ్స్(ఆయుధాగారం), కమీషనరేట్ కేంద్రంలోని 9వ తెలంగాణ ఎన్.సి.సి. బెటాలియన్‌కు చెందిన బెల్ ఆఫ్ ఆర్మ్స్(ఆయుధాగారం)ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకస్మికంగా సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా సీపీ గౌష్ ఆలం ఆయుధ భద్రతా గదిలోని భద్రతా ప్రమాణాలను పరిశీలించారు: ఆయుధాల నిల్వ భద్రత: భద్రతా గదిలోని వివిధ రకాల తుపాకులు, మందుగుండు సామగ్రి నిల్వ ఉన్న విధానాన్ని, గది రక్షణ చర్యలను ప్రత్యక్షంగా సమీక్షించారు. లెక్కల పరిశీలన: ఆయుధాగారంలో ఉన్న మొత్తం తుపాకుల సంఖ్యను, అధికారిక రికార్డుల్లో నమోదైన వివరాలతో సరిపోల్చి తనిఖీ చేశారు. రిజిస్టర్ల నిర్వహణ: సిబ్బందికి ఆయుధాలు కేటాయించే, తిరిగి జమ చేసుకునే లాగ్‌బుక్‌లు, స్టాక్ రిజిస్టర్లను నిశితంగా పరిశీలించి రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వహణ సూచనలు: ఆయుధాల పనితీరు సక్రమంగా ఉండేలా నిరంతరం సర్వీసింగ్ చేయాలని, భద్రతా నిబంధనలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉల్లంఘించవద్దని అడ్మిన్ ఆర్ఐ శ్రీధర్ రెడ్డి, అధికారులకు స్పష్టమైన ఆదేశా లు జారీ చేశారు.ఆయుధాల భద్రత విషయంలో అత్యంత అప్రమ త్తంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అడ్మిన్, ఆయుధాగార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ కాదు పాయిజన్...



పలు హోటల్‌లలో కల్తీ పదార్థాలు

వంట గదులలో పురుగులు, బొద్దింకలు

ఆహార భద్రత కమిషన్ ఆకస్మిక తనిఖీలు

అనుమతులేని హోటల్‌ల స్పాట్ సీజ్ నిబంధనల ఉల్లంఘినకు నోటీసుల జారీ

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా హోటల్ లలో ఇష్టారాజ్యంగా అపరిశుభ్రం, కల్తీ రాజ్యమేలుతోంది. ఆహార తయారీ సంస్థలో తయారయ్యే స్వీట్లు కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లోని పలు స్వీట్ షాపులు, బేకరీలకు సరఫరా చేయబడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి నేతృత్వంలో జిల్లాలోని పలు ఆహార వ్యాపార సంస్థలపై ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడ్డాయి. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బహుపేటలోని శ్రీ బాలాజీ మ్యాజిక్ మిఠాయి, కరీంనగర్ పట్టణంలోని కూచిపూడి రెస్టారెంట్, ఫేమస్ హోటల్, మతామ్ అల్ హబీబి అరేబియన్ ఫ్యామిలీ రెస్టారెంట్ లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఫేమస్ హోటల్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించి, వెంటనే మూసివేయించారు. శ్రీ బాలాజీ మ్యాజిక్ మిఠాయి షాప్ తనిఖీలో తీవ్ర ఆహార భద్రతా, పరిశుభ్రత లోపాలు గుర్తించబడ్డాయి. తయారీ ప్రాంగణం అత్యంత అపరిశుభ్రంగా ఉండటంతో పాటు, పరిశుభ్రత ప్రమాణాలు పాటించబడటం లేదని అధికారులు గుర్తించారు. పాలతో తయారు చేయాల్సిన స్వీట్లను, అజ్మేరి కలాకండ్ ను మైదాతో తయారు చేస్తుండగా, మిల్క్ మైసూర్ పాక్ కు కూడా పాలు ఉపయోగించకుండా అత్యంత అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారు చేస్తున్నట్లు గుర్తించారు. సుమారు 40 కిలోల కల్తీ అజ్మేరి కలాకండ్, మిల్క్ మైసూర్ పాక్ ను సంఘటనా స్థలంలోనే ధ్వంసం చేశారు. ఈ ఉత్పత్తుల తయారీని నిరోధించేందుకు సుమారు 1,300 కిలోల ముడి పదార్థాలైన మైదా, చక్కెర తదితరాలను స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006 ప్రకారం సంస్థ యొక్క ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ రద్దుకు ఆదేశించారు. కూచిపూడి రెస్టారెంట్ లో తనిఖీలో అపరిశుభ్రత, నిర్లక్ష్యంగా భారతంలో భద్రపరచడం వంటి వాటిని గుర్తించారు. బట్టర్ నాన్ తయారీలో ఫ్యాట్ స్ప్రెడ్ వినియోగిస్తున్నట్లు గుర్తించగా, సంబంధిత ఆహార ప్రమాణాలు, లేబులింగ్ పరిశీలనకు పంపించారు. సంబంధిత ఆహార వ్యాపారికి ఇంప్రూవ్‌మెంట్ నోటీస్ జారీ చేశారు. మతామ్ అల్ హబీబి అరేబియన్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో ఆహార తయారీలో కృత్రిమ రంగులు, వంటశాలలో బొద్దింకలు, సుమారు 8 కిలోల హాండీ రైస్ ను గుర్తించి, సంఘటనా స్థలంలోనే పారవేయించడంతో పాటు లైసెన్స్‌ను రద్దు చేశారు. ఆహార పదార్థాల నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు. ఆహార భద్రత శాఖ ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన ఆహారం అందించేందుకు ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తుందని సంబంధిత అధికారులు తెలియజేశారు..





హెల్త్ సబ్ సెంటర్ల పనులను వేగంగా పూర్తి చేయాలి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : పంచాయతీరాజ్ శాఖ, టీజీఎంఎస్ ఐడీసీ ఆధ్వర్యంలో హెల్త్ సబ్ సెంటర్స్ తుది దశ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు ఎన్ హెచ్ ఎం, 15 ఆర్థిక సంఘం నిధులు ఇతర నిధులతో పంచాయతీరాజ్ శాఖ,టీజీఎంఎస్ ఐడీసీ ఆధ్వర్యంలో జిల్లాలో హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పై జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో ఆయా శాఖల జిల్లా అధికారులతో గురువారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ తుది దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా భవనాల్లో నీటి, విద్యుత్, టాయిలెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని, ఎప్పటిక ప్పుడు పనుల పురోగతిని ఆయా శాఖల జిల్లా అధికారులు సమీక్షించాలని, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సుదర్శన్ రెడ్డి, టీజీఎంఎస్ ఐడీసీ ఈఈ విశ్వప్రసాద్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా రామస్వామి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త : ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి గ్రామానికి చెందిన రామస్వామి శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండలంలోని 35 మంది ఉప సర్పంచ్‌లకు గాను 24 మంది రామస్వామికి మద్దతుగా ఓటు వేసి గెలిపించారు.ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లు ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రతి ఉప సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నిషేధిత భూముల జాబితాపై బీజేపీ వినతి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త : నిషేధిత భూముల జాబితా (22ఏ)లో చోటుచేసుకున్న పొరపాట్లను సరిదిద్దాలని కోరుతూ బీజేపీ నాయకులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయములో అధికారికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితాలో అనేక భూములు పొరపాటున నమోదయ్యాయని పేర్కొన్నారు. దీనివల్ల రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తహసీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముత్యాల జగన్ రెడ్డి, అనిల్, శ్రీనివాస్, సంతోష్, శ్రవణ్, స్వామి, లక్ష్మా రెడ్డి, గోపాల్, భారతి, నవీన్, ముత్తక్క, లావణ్య,దివ్య,కమలాకర్,పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి...

సుల్తానాబాద్, ప్రభాతవార్త: వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజకులు ఐక్యంగా ముందుకు సాగాలని రజక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి, ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిట్టూరి రాజేశం, మైసయ్య, కొత్తకొండ శ్రీనివాస్, దీపక్, కృష్ణ, తోటపల్లి సంతోష్, ఓదల్, ఉప్పలపాటి మహేష్, మైలారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రి భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

నాణ్యతతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త ;

మెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను, అర్బన్ కాలనీ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలించి నిర్మాణంలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించడంలో ఈ భవనాలు కీలకమని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన సామగ్రిని ఉపయోగించాలని స్పష్టం చేశారు.ప్రతి దశలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి పనుల నాణ్యతను నిర్ధారించాలని ఆదేశించారు. నిర్మాణ పనులను పూర్తి స్థాయిలో చేసి త్వరలో భవనాలను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ



పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, ఆసుపత్రి సూపరిండెంట్ సాజిద్ అహ్మద్ , తహసీల్దార్ మక్తర్ పాషా, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చెస్ పోటీల్లో అక్షర స్కూల్ విద్యార్థి మోక్షజ్ఞ

ప్రతిజిల్లా స్థాయి పోటీలకు అర్హత

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త : మెట్ పల్లి మండలంలోని వెల్లుల్లలో ఇటీవల జరిగిన మండల స్థాయి చదరంగం పోటీల్లో పట్టణంలోని అక్షర హైస్కూల్ విద్యార్థిని ఎర్రోజి మోక్షజ్ఞ ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొత్తూరు శ్రీనివాస్ గురువారం ఆమెను సన్మానించి అభినందించారు. మోక్షజ్ఞకు శిక్షణ అందించిన పీఈటీ నాగేంద్రతో పాటు, క్రీడల్లో ఆమెను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను కూడా శ్రీనివాస్ అభినందించారు.

చేపల పెంపకం క్షేత్రాన్ని సందర్శించిన

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము కనపర్తి గ్రామములో అదే గ్రామానికి చెందిన బంగారి అనిల్,గుళ్ళ కిరణకుమారులు 20 గుంటల భూమిలో సంయుక్తంగా నిర్వహిస్తున సమీకృత చేపల పెంపకం క్షేత్రాన్ని గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.గీత సందర్శించారు.ఈ సందర్భంగా ఆమెకు నిర్వాహకులు 15000 వేల కెపాసిటీ గల రెండు ట్యాంక్ లలో ఒక్కొక్కటి 1500 కెపాసిటీ గల ఈ ట్యాంక్ లలో 2600 ల బొమ్మ చేపలను పెంచుతున్నామని వివరించారు.ఈ గుంటల భూమిలో కూరగాయలు,నాటుకోళ్ళ పెంపకం చేస్తున్నామన్నారు.అంతే కాకుండా మరో ఏడు గుంటల్లో ఫారం పాండ్ తవ్వి 3 నెలల చేప పిల్లల పెంపకం తర్వాత ట్యాంక్ నుండి పాండ్ లోకి వేస్తామని నిర్వాహకులు సమగ్రంగా వివరించారు.

గ్రామీణాభివృద్ధి అధికారి..... గ్రామీణాభివృద్ధి అధికారి గీత మాట్లాడుతూ కోళ్ల పెంపకం కోసం వి బి జి రాంజీ పథకంలో షెడ్లు,ఫారం పాండ్ లు ఇస్తున్నామని,అంతేకాకుండా మహిళ సంఘాల సభ్యులకు స్త్రీ నిధి ద్వారా , సీఐఎఫ్ ద్వారా ఇప్పిస్తున్నామని తెలిపారు.రైతులు సాధారణ వ్యవ సాయం కాకుండా చేపలు, కోళ్లు,రొయ్యలు ,కూరగాయలు సాగుచేయాలని,తక్కువ భూమిలో ఎక్కువ లాభం పొందేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ పి డి,రవికుమార్ గ్రామ సర్పంచ్ మహకల ఉమా,డి పీఎంలు సతీష్,కరుణాకర్ ఎ పిఎం లు సుధాకర్,రఘుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న మినీ టిప్పర్ల పట్టివేత.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము నర్సింగాపూర్ పొలిమేరల్లో అక్రమంగా హుజురాబాద్ మండలము రాంపూర్ గ్రామానికి చెందిన గండికోట మహేష్,గండికోట తిరుపతి ,గండికోట సాంబరాజులు మట్టిని అక్రమంగా తరలిస్తున్న మూడు మినీ టిప్పర్ల పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి, గురువారం ఎస్సై ఆవుల తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం విజయవంతం చేయండి..

బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల నిర్విరామ సేవా ప్రయాణాన్ని, దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని, వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈనెల 17 నుండి అక్టోబర్ 17 వరకు చేపట్టిన ఖిసేవా సంకల్ప అభియాన్ఖి కార్యక్రమంను విజయవంతం చేయాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని బిజెపి ఖిసేవా సంకల్ప అభియాన్ఖి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి సేవా సంకల్పయాన్ ప్రోగ్రాం కు సంబంధించిన కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితాన్ని, ఆయన అంకితభావాన్ని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం కోసం సేవా సంకల్పంతో నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ సూచించిన, నిర్దేశించిన ప్రతీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు, మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, సంపత్ రావు, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆడువాల శ్రీధర్, కేస స్వరూప, ఆకుల తిరుపతి, ఈశ్వర్ లతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో దళితులు నడిచిన రహదారిని శుద్ధి చేయడం అమానుషం : మెట్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్

మెట్‌పల్లి, సెప్టెంబర్ 10: ఎర్రవెల్లిలో దళితులు నడిచిన ప్రజా రహదారిని పసుపు నీటితో శుద్ధి చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు, ఫొటోలపై మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి రైసుద్దీన్ తీవ్రంగా ఖండించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైస్ మాట్లాడుతూ ఎర్రబెల్లిలో జరిగిన ఘటన కుల వివక్ష, అంటరానితనానికి నిదర్శనమని అన్నారు. ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలందరూ సమానులేనని, కుల వివక్షకు తావులేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ బత్తుల నరేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కాంగ్రెస్ నాయకులు మైలారపు రాంబాబు కౌన్సిలర్లు రెబస్ మహేష్, కాంగ్రెస్ నాయకులు, షేక్ మహమ్మద్, పెంట ప్రణయ్, జాకీర్, రాజగోపాల్, బర్ల సూరి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త



కుక్కల బెడద నివారించాలని వినతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మెట్‌పల్లి పురపాలక సంఘం పరిధిలోని 16వ వార్డులో కుక్కల బెడదను నివారించాలని కోరుతూ వార్డు కౌన్సిలర్ అరిసె వనజ మురళి గురువారం మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. గత కొన్ని రోజులుగా వార్డులో కుక్కలు గుంపులుగా రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు. సెప్టెంబర్ 5న నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమంలో స్థానిక ప్రజలు ఈ సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కుక్కల బెడదను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు అరిసె మురళి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

మల్లాపూర్ ప్రభాతవార్త : మల్లాపూర్ మండలం మండలంలోని మల్లాపూర్ లో పలు గ్రామాల్లోతో పాటు చిట్టాపూర్ గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి లింగం పల్లి జలంధర్ మాట్లాడుతూ... తెలంగాణ ముద్దుబిడ్డ, తెలంగాణ వీరనారి, తెలంగాణ ఆడపడుచు భూమికోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల విముక్తి కోసం, ఒక ఆడది చూపించిన ధైర్యం చూపించిన తెగింపుకు నిలువెత్తు నిదర్శనం సాకలి ఐలమ్మ అని కొనియాడారు. అలాగే హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద సాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రభుత్వానికి సూచించారు. తమ జాతి గౌరవాన్ని కాపాడాలని తెలంగాణ సాయుధ పోరాట యోధుల్ని గుర్తించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ సంపతి శంకరమ్మ, ఉపసర్పంచ్ బాలసాని ప్రణయ్ గౌడ్, మండల అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ గౌడ్ సంతోష్, మకిలి రాకేష్, వార్డు మెంబర్ రామగిరి సంజీవ్, సంఘ సభ్యులు లింగంపెల్లి రాములు, కదుర్కపు రవి, మారాసి గంగారాం,లింగంపెల్లి లింగం, కదుర్కపు పోశయ్య, మారాసి రాజేశం, కదుర్కపు రంజిత్, లింగంపెల్లి వంశీ, శేఖర్, సురేష్ పాల్గొన్నారు.



ఫుట్‌పాత్ ఆక్రమణలపై మున్సిపల్ చర్యలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలో ఫుట్ పాత్‌లు, రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసిన అడ్వర్టైజ్ మెంట్ బోర్డులను మున్సి పల్ అధికారులు గురువారం తొలగిం చారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. రోడ్లపై ఇష్టారాజ్యంగా అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు, ప్రజల నడకకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో అధికారులు వాటిని తొలగిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోడ్లపై అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులు, తోపుడు బండ్లు, పానీపూరి బండ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నరేష్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహార సేవలను
సద్వినియోగం చేసుకోవాలి...

ఐసిడిఎస్ సిడిపిఓ సబిత పిలుపు

అంబేద్కర్ నగర్ సెక్టర్ పరిధిలో ఘనంగా పోషణ మాసోత్సవాలు

ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ సబిత పిలుపునిచ్చారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అంబేద్కర్ నగర్ సెక్టర్ పరిధిలోని కుమ్మరి గల్లి అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పోషకాహారంతోనే ఈ సందర్భంగా సిడిపిఓ సబిత మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమైన పోషణ మాసోత్సవ కార్యక్రమాలు వచ్చే నెల 9వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ ఆహారంలో పౌష్టికాహారం, సమతుల ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సరైన పోషకాహార లోపం వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలను నివారించేందుకు గ్రామాల్లో, వార్డుల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే పూర్తి ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. చిన్నారులలో రక్తహీనత, తీవ్ర లోపపోషణ నివారణే లక్ష్యంగా అంగన్వాడీ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారమే పునాది కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వార్డు కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్ మాట్లాడుతూ... పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారమే ప్రధాన పునాది అని స్పష్టం చేశారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాలు, గుడ్లు, బాల అమృతం వంటి అత్యంత నాణ్యమైన ఆహారాన్ని ఉచితంగా అందిస్తోందని, దీనిని ప్రతీ కుటుంబం వినియోగించుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని కోరారు. వార్డు పరిధిలోని ప్రజలందరికీ ఆరోగ్యకరమైన వాతావరణం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ఉమారాణి, సూపర్వైజర్ అంజలి అంగన్వాడీ టీచర్లు మడూరి నీరజ, రజని, స్థానిక మహిళలు, తల్లులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఉత్తమ సింగర్గా గుగ్గిళ్ల శ్రీనిక..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త : తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా గురువారం తంగళ్లపల్లి మండలం మండేపల్లి ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో 6వ తరగతి విద్యార్థిని గుగ్గిళ్ల శ్రీనిక గౌడ్ ఉత్తమ గాయనిగా ఎంపికైంది. తెలంగాణ యాస,భాషపై నిర్వహించిన పాటల పోటీ విభాగంలో శ్రీనిక ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్,ఉపాధ్యాయులు ఆమెకు మెమెంటో అందజేసి అభినందించారు. అనంతరం మండేపల్లి సర్పంచ్ గాదగోని సాగర్, ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ గడ్డం రచన మధుకర్, సారంపల్లి సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య నర్సయ్యలు శ్రీనికను అభినందిస్తూ భవిష్యత్తులో గొప్ప గాయనిగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు..



తంగలపల్లి ప్రభాతవార్త : చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా తంగళ్లపల్లి మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొడం రమణ మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని,ఆమె స్ఫూర్తితో నేటి యువత పోరాట పంథాను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బూర శ్రీనివాస్, లక్ష్మణ, శంకర్, మరికంటి నర్సయ్య, గంగాధర్, వేణు, నరేందర్, పెంటయ్య, రమేష్, రజిత పాల్గొన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిన సెప్టెంబరు 17ను ప్రభుత్వం అధికారికంగా ఖితెలంగాణ విమోచన దినోత్సవంఖిగా నిర్వహించాలని భాజపా సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, ఉద్యమ ప్రాంతాలను స్మారక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మ్యాన రాంప్రసాద్, మెరుగు శ్రీనివాస్, సిద్ధి దేవరాజు, కంబోజు శ్రీధర్, బండారి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





గణేష్ ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వినాయక చవితి నేపథ్యంలో ఎస్పీ మహేష్ బి గితె,

వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె , అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా కావాల్సిన క్రేన్స్, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని ఆయా కమిషనర్లు ఆదేశించారు. స్టీల్ గ్లాస్ లతో నీటిని ఇవ్వాలని తెలిపారు మండపాల వారీగా మున్సిపల్ సిబ్బందిని నియమించి పారిశుధ్య పనులు చేయించాలని సూచించారు. ప్రతి మండపం వద్ద డస్ట్ బిన్ ఏర్పాటు చేయించాలని తెలిపారు. ఎన్ పీ డీ సీ ఎల్ అధికారులు వినాయక మండపాలు, నిమజ్జనం రోజున విగ్రహాలు వెళ్లే దారిలో విద్యుత్ తీగలు ఎత్తు పెంచి ఇబ్బంది కలగకుండా చూడాలని, సమస్యల పరిష్కారానికి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. మండపాల నిర్వాహకులు ఎన్ పీ డీ సీ ఎల్ అధికారుల వద్ద తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో, అలాగే అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో జాలర్లను నియమించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్ లు, మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. పోలీసులు అగ్ని మాపక శాఖలు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా రవాణా శాఖ అధికారులు నిమజ్జనం సాఫీగా సాగేలా కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ వివరాలను పోలీస్ శాఖ వెబ్ సైట్ లో నమోదు చేయాలని ఎస్పీ మహేష్ బి గితె సూచించారు. నిమజ్జనం రోజున నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలని కోరారు. ప్రతి మండపం వద్ద ప్లాస్టిక్ డ్రమ్ములో నీరు, ఇసుక నిలువ ఉంచాలని సూచించారు. పోలీస్ శాఖ వారి వెబ్సైట్ లో వివరాలు నమోదు చేయాలని వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రాచారి, శ్రీనివాసులు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి హిమశ్రీ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త





ఎమ్మెల్యేల సస్పెనేషన్ ఎత్తివేయాలి

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ల సస్పెనేషన్ ఎత్తివేయాలి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేసీఆర్ నివాసానికి కాంగ్రెస్ గుండాల, రౌడీ లతో దాడి కి ఉసిగోల్పడం దారుణం అన్నారు. న్యాయస్థానాలు జోక్యం చేసుకొని, సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, బొల్లి రామ్మోహన్, అనిల్, కుంబాల మల్లారెడ్డి, రాజు, మ్యాన రవి, బాల మల్లు, సాయికుమార్, కందుకూరి రామా గౌడ్, అనిల్ గౌడ్ మొగిలి నాగరాజు నాయకులు పాల్గొన్నారు



బస్వాపూర్లో ఉచిత వైద్య శిబిరం..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.. తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో మెడికవర్ హాస్పిటల్స్,కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శేఖర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పుర్మాని రాజ శేఖర్ రెడ్డి,ఉపసర్పంచ్ అనిల్, వార్డు సభ్యులు సజ్జనం ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్ వేణు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు అందజేత..

తంగళ్లపల్లి,ప్రభాతవార్త : తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఐదు అంగన్వాడీ కేంద్రాలకు నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్ జలగం ప్రవీణ్ తన సొంత నిధులతో ఫ్యాన్లు అందజేశారు. గురువారం నిర్వహించిన ప్రత్యేక



గ్రామసభలో సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగనాన్వాడీ టీచర్లు ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా సత్తు వెంకట్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త : తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామ రెడ్డి సంఘం నూతన పాలకవర్గాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సత్తు వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షుడిగా కడారి అశోక్ రెడ్డి,క్యాషియర్ గా పూర్మనీ సంతోష్ రెడ్డి,కోశాధికారిగా ముత్తంగి ప్రతాప్ రెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కుల సంఘం అభివృద్ధికి,సభ్య లబ్ధికతకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు..



కష్టకాలంలో కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా : మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోగల్ల శ్రీనివాస్,ఆయన కుటుంబ సభ్యులు తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి గురువారం వారిని స్వగృహంలో పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలే తన నిజమైన బలమని,తన రాజకీయ ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్పష్టం చేశారు.



పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నమ్మకంగా పనిచేసే ప్రతి ఒక్కరికీ కష్టకాలంలో ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు.కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి చోసం తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయం అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి. నందయ్య అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి (చిట్యాల) ఐలమ్మ చూపించిన తెగువ తెలంగాణ ధీరత్వానికి తార్కాణం, బహుజన పోరాట పటిమకు ప్రతీక అని, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆమె ధైర్యం, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ. ముకేశ్ ఖన్నా, కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షులు.దుమల రాజ్ కుమార్,కౌన్సిలర్ గిరిధర్, పెద్దింటి రాజు, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



పీహెచ్‌సీలో జిల్లా ఉప వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ కల్లేడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు పట్టీతో పాటు ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఫార్మసీలోని మందుల నిల్వలను,వ్యాక్సిన్ల భద్రత కోసం ఏర్పాటు చేసిన కోల్డ్ చైన్ వ్యవస్థను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.గ్రామాల్లో ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన ఆయన,సీజనల్ వ్యాధులైన జ్వర కేసుల నమోదు వివరాలు దోమల నివారణకు చేపడుతున్న లార్వా సర్వే తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందిని ఆదేశించారు.



ఐలమ్మ విగ్రహానికి భారత్ సురక్ష సమితి నాయకుల నివాళి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త: తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి భారత్ సురక్ష సమితి నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సి స్ రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అరవ లక్ష్మి, అక్కినపెల్లి కశి నాధం, సింగం గంగాధర్, వేముల పోచమల్లు,మ్యాన సుధాకర్, నాయిని సంజీవ్ రావు, కొక్కుల ఆంజనేయులు, చిలుక రాజన్న, బొందుకురి శ్రీనివాస్, కొత్తాకొండ బాలన్న తదితరులు పాల్గొన్నారు.





వినాయక నవరాత్రి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలో రెడ్డి జన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి.ఇందులో భాగంగా గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఘనంగా ఆవిష్కరించారు.జిల్లా రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పెర వెంకటరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సంఘ సభ్యులు సమావేశమై నవరాత్రి ఉత్సవాల నిర్వహణా తీరుతెన్నులపై చర్చించారు. వినాయక నవరాత్రి వేడుకలను ప్రతి ఒక్కరూ భక్తిశద్ధలతో, ఎలాంటి విబేధాలు లేకుండా ఐకమత్యంతో విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యతను చాటేలా ఈ ఉత్సవాల ను నిర్వహిస్తున్నామని,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించాలని కోరారు.ఈ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జగిత్యాల రెడ్డి మహిళా కిట్టి సభ్యులు,రెడ్డి జన సంక్షేమ సంఘం నాయకులు,సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



శ్రమజీవులను ప్రత్యేక కేటగిరీగా గుర్తించాలి

భవానీనగర్ నుండి శ్రమజీవుల యాత్ర ప్రారంభం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: శ్రమజీవులను ప్రత్యేక కేటగిరీగా గుర్తించి, వారి వృత్తుల వారీగా సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని శ్రమజీవుల ఐక్య పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన యాత్రను భవానీనగర్‌లో అడ్డ శ్రామికులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.జె. దేవవరం, సమన్వయ కమిటీ నాయకుడు కేతిరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ.. శ్రమజీవులు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ, కష్టపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నప్పటికీ ప్రభుత్వపరంగా సరైన గుర్తింపు లేదన్నారు. శ్రమజీవుల స్థితిగతులపై ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించి, వారి సమస్యలను ప్రభుత్వానికి సిఫారసు చేసేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. శ్రమజీవులకు నెలకు రూ.2 వేల భృతి అందించాలని, ప్రతి మండల కేంద్రంలో లేబర్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో కోఆప్షన్ సభ్యులుగా, శాసనసభలో ఎమ్మెల్సీలుగా శ్రమజీవుల ప్రతినిధులకు అవకాశం కల్పించాలని కోరారు. ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతో పాటు పట్టణ ఉపాధి చట్టాన్ని తీసుకువచ్చి కూలీలకు నిరంతరం పనులు కల్పించాలని సూచించారు.ఈ యాత్ర భవానీనగర్ నుంచి ప్రారంభమైన యాత్ర ధర్మపురి, బుగ్గారం, వెల్గటూర్, ఎండపల్లి, రామగుండం, గోదావరిఖని, జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మీదుగా మంచిర్యాల వరకు కొనసాగుతుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమలాకర్, మునీష్, రంజిత్, లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



కళాశ్రీ కాళోజి పురస్కారం... అభినందనీయం...

జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంగన భట్ల దినేష్...

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త : ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణ రావు జయంతి / తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు కాళోజి రాష్ట్ర స్థాయి పురస్కారం కార్యక్రమం స్థానిక పెన్షనర్ భవన్ లో కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా చైతన్యానికి మారుపేరు, ప్రజాకవి, పద్మవిభూషణ్ శ్రీ కాళోజి నారాయణ రావు గారి 112వ జయంతి మరియు తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు. ప్రముఖ రచయిత కె.వి. నరేందర్, పెన్షనర్ సంఘ అధ్యక్షుడు కరబూజ రవీందర్ గౌడ్, పోపా అధ్యక్షుడు ఏ వి ఎన్ రాజు, టి.వి. సూర్యం, మల్లికార్జును, అడ్మిన్స్ అయిత అనిత, కటుకం కవిత, లక్కరాజు శ్రీలక్ష్మీ, మద్దెల సరోజన, ఉజగిరి జమున, ములస్థం లావణ్య, సవిత కంకటి, రచన, ఓదెల గంగాధర్, పులి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నరేందర్‌కు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం...



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త : జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత కేవి. నరేందర్‌కు 2015 సంవత్సరపు ఉత్తమ నవలా రచయితగా తెలుగు విశ్వవిద్యాలయం నిపుణుల కమిటీ ఎంపిక చేసినట్లు వైస్ ఛాన్సలర్ శ్రీ వెలుదండ నిత్యానందరావు ప్రకటించారు. ఖిబొంబాయి ఫైల్స్ఖి (బొంబాయి) నవలకు గాను ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రాల నుండి 12 మంది రచయితలకు ఒక్కో విభాగం కింద ఈ పురస్కారాన్ని ఇస్తుండగా, నవలా విభాగంలో నరేందర్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. గతంలో కూడా తెలుగు విశ్వవిద్యాలయం ఖికీర్తి పురస్కారంఖి అందుకున్నారు. నరేందర్‌కు ఈ అవార్డు రావడం పట్ల పలువురు సాహిత్యాభిమానులు కళాశ్రీ గుండేటి రాజు, కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, కటుకం కవిత, లక్కరాజు శ్రీలక్ష్మీ, చిందం సునీత, ములస్థం లావణ్య, పులి గోవర్ధన్, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, అభినందించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

బీర్ఎస్ నాయకులపై ఎస్సి ఎస్టీ కేసులు నమోదు చేయాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త : డీసీసీ ఎస్సి విభాగం చైర్మన్ దుమాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టీపీసీసీ ఎస్సి విభాగం చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎర్రవల్లి ఫామ్ హౌస్ ముందు దళితుల దండోరా వేసి నిరసన వ్యక్తం చేస్తా దళితుల పాల్గొన్నారని, మైల పడింది అని ఆ ప్రదేశాన్ని గంగా జలం, పసుపు నీళ్లతో శుద్ధి చేసిన బి ర్ స్ నాయకులపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం నాయకులు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు బడుగు రాజేందర్, బొల్లారపు గిరిధర్ , మద్దెల నారాయణ, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు నక్క అశోక్, కంటే అంజయ్య,కోలేపాక మల్లేష్,కడమండ కమలాకర్, గజ్జెల రాజు,కట్కూరి సురేష్, నక్క మణి తేజ, నక్క నిఖిల్ తేజ, శ్రీనివాస్ పాల్గొన్నారు



డీజే నిర్వాహకుల బైండోవర్

కొత్తపల్లి సెప్టెంబర్ 10(ప్రభాతవార్త

వినాయక చవితి వేడుకల సందర్భంగా కొత్తపల్లి పోలీసులు మండల పరిధిలోని లోని డీజే , సౌండ్ బాక్సులు నిర్వాహకులకు డీజే సౌండ్ బాక్స్ ల వలన కలిగే దుష్ప్రభావాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ మాట్లాడుతూ డీజే బాక్స్ వలన విడుదల అయ్యే శబ్దం కారణంగా శబ్ద కాలుష్యం అవడం మాత్రమే కాకుండా వాటి నుంచి వచ్చే తీవ్రమైన ధ్వని తరంగాల వల్ల మనుషులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని తీవ్రమైన ధ్వని తరంగాల వలన ఎంతోమంది గుండెపోటుకు గురై మరణించిన సంఘటనలు



జరిగాయని అందువలన రానున్న గణేష్ నవరాత్రి వేడుకలు ఇతర పండుగల సందర్భంగా డీజే బాక్సులను వినియోగించ కూడదని హెచ్చరించారు. భవిష్యత్తులో డీజే , సౌండ్ బాక్స్ లను వినియోగించకుండా నిర్వాహకులను కొత్తపల్లి మండల తాసిల్దారు ముందు బైండోవర్ చేశారు

రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి

కొత్తపల్లి, సెప్టెంబర్ 10(ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం జారీచేయనున్న రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం కొత్తపల్లి క్లస్టర్ పరిధిలోని రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఫజిల్ సూచించారు. కొత్తపల్లి రైతు వేదికలో రైతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహిస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి కోసం ఈ గుర్తింపు కార్డు తప్పనిసరి అని తెలిపారు.



రైతులు ఆధార్ నంబరు, ఆధార్ అనుసంధానిత ఫోన్ నంబర్, తమ భూ యజమాన్య పాసు పుస్తక ప్రతులతో రైతు వేదికలో సంప్రదించాలని తెలియజేశారు.

పుట్టగొడుగులు శిక్షణ కార్యక్రమం

కొత్తపల్లి,సెప్టెంబర్ 10(ప్రభాతవార్త)

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని బీజేఆర్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో పుట్టగొడుగుల సాగుపై "ఆరోగ్య పుట్టగొడుగులు" శిక్షణ కార్యక్రమాన్ని కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో నిర్వహించారు. రైతులు, మహిళా రైతులు, యువతకు పుట్టగొడుగుల సాగుపై అవగాహన కల్పించడంతో పాటు, ఈ రంగాన్ని స్వయం ఉపాధి, అదనపు ఆదాయ మార్గంగా అభివృద్ధి చేసుకునే అవకాశాలను వివరించారు. శిక్షణలో భాగంగా డా ఎం రాజేంద్ర ప్రసాద్ పుట్టగొడుగుల పెంపకానికి అవసరమైన వివిధ అంశాలను ప్రాయోగికంగా వివరించారు. ముఖ్యంగా పుట్టగొడుగుల పెంపకం విధానం, సాగుకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, సబ్‌స్ట్రేట్ తయారీ , నింపడం, స్పాన్ తయారీ మరియు వినియోగం, వివిధ రకాల పుట్టగొడుగుల సాగు,



సంరక్షణ పద్ధతులు, మార్కెటింగ్ విధానాలు, ఉత్పత్తి అనంతర నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ చైర్మెన్ శంకరయ్య, మహిళా రైతులు, రైతులు, బి.ఎస్‌సి. అగ్రికల్చర్ విద్యార్థులు వైష్ణవి, ఆస్నా, హంపి, కార్తీక్, శిరీష, శివ పాల్గొన్నారు.

ఎన్జీఎస్ తో ప్రభావవంతమైన క్యాన్సర్ చికిత్స

యశోద హాస్పిటల్ ఆంకాలజిస్ట్

డా.శిఖర్ కుమార్

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త

:హైదరాబాద్ లోని హైటెక్ సిటీ లో గల యశోద హాస్పిటల్ లో అందుబాటులోకి తీసుకువచ్చిన అత్యాధునిక ఇన్ హౌస్ నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ విధానం ద్వారా ఖచ్చితమైన, నిర్దేశిత కాన్సర్ చికిత్స అందించవచ్చని ఆ సంస్థ ఆంకాలజిస్ట్ డా.శిఖర్ కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని యశోద మెడికల్ సెంటర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ విధానం ద్వారా ఆసుపత్రిలోనే కణితి యొక్క డిఎన్ఏ, ఆర్ఎన్ఏ లను విశ్లేషించడం, ముదిరిన దశలో క్యాన్సర్ రోగులకు వేగవంతమైన చికిత్స అందించవచ్చున్నారు. అధునాతన సాంకేతికతతో కూడిన ఈ పరీక్షా విధానం జన్యుపరమైన మార్పులను అత్యంత ఖచ్చితత్వంతో గుర్తించగలదని, పీసిఆర్, డిజిటల్ డ్రాప్‌లెట్ పీసిఆర్, ఫిష్, ఇమ్యునోహిస్టోకెమిస్ట్రీ, ఇతర మాలిక్యులర్ డయాగ్నస్టిక్ పరీక్షలను కూడా నిర్ధారించవచ్చన్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము, జీర్ణకోశ సంబంధిత క్యాన్సర్



లతో బాధపడుతున్న రోగులకు ప్రయోజనకరమని, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని చెప్పారు. రాష్ట్రంలో కాలుష్యం, జీవనశైలి మార్పుల కారణంగా గత 10 ఏళ్లలో క్యాన్సర్ కేసులు రెట్టింపు అయ్యాయని, గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాలలో క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. హెచ్పీవీ టీకా వల్ల మహిళలలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తగ్గిందని, ఆలస్య వివాహాలు, ఆలస్యంగా గర్భం దాల్చడం వల్ల మహిళల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. క్రమం తప్పకుండా మామోగ్రఫీ, పాప్ స్మియర్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.

సంకల్ప్ అభియాన్ విజయవంతం చేయాలి

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకొని, మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 9 సేవా కార్యక్రమాలు విజయవంతం చేపట్టే దిశగా మానకొండూర్ సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్ భాష బోయిన ప్రదీప్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు సిహెచ్ నరసింహ రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు సమన్వయంతో విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి బీజేపీ జిల్లా నాయకులు అప్పని తిరుపతి, మియాపురం లక్ష్మణాచారి , మండల ప్రధాన కార్యదర్శులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్ మండల సీనియర్ నాయకులు, సొన్నాకుల శ్రీనివాస్, ముద్దసాని రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు, పోచంపల్లి శ్రీనివాస్ ఎదులాపురం అశ్విన్ తేజ, ఆరేపల్లి సునంద్, మాదాసు కుమార్ , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త





నిషేధిత జాబితాలోని భూములపై సమగ్ర విచారణ చేపట్టాలి

బీజేపీ జిల్లా నాయకులు సిహెచ్ నరసింహరాజు

మానకొండూర్, ప్రభాతవార్త

మానకొండూర్ మండల పరిధిలో 22తి నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న భూములపై సమగ్ర విచారణ చేపట్టాలని బిజెపి జిల్లా నాయకుడు సిహెచ్ నరసింహరాజు డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన హక్కులు కలిగి ఉన్న అర్హత గల భూములను 22తి నిషేధిత జాబితా నుంచి తొలగించి బాధిత ప్రజలకు న్యాయం చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. మానకొండూర్ తహశీల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అర్హత ఉన్న భూములకు న్యాయం జరిగే వరకు బీజేపీ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అప్పని తిరుపతి, మియాపురం లక్ష్మణాచారి , మండల ప్రధాన కార్యదర్శులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్ మండల సీనియర్ నాయకులు, సొన్నాకుల శ్రీనివాస్, ముద్దసాని రాజిరెడ్డి ఉపాధ్యక్షులు, పోచంపల్లి శ్రీనివాస్ ఎదులాపురం అశ్విన్ తేజ, కిసాన్ మోర్చా అధ్యక్షులు అడప రవి, గాడిచర్ల భూమయ్య, ఆరేపల్లి సునంద్, మాదాసు కుమార్ , కార్యకర్తలు, భూ యజమానులు పాల్గొన్నారు



అర్హులైన అందరికీ పెన్షన్లు మంజూరు.

తాడికొండ,ప్రభాతవార్త: అర్హులైన ప్రతి పేదవారికి వికలాంగుల పెన్షన్లు ప్రభుత్వం అందజేస్తుందని శ్రీనివాస్ నగర్ గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వికలాంగుల పెన్షన్ ల సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంతమంది వికలాంగులు ఉన్నారు, వారిలో ఎంతమందికి సదరం సర్టిఫికెట్లు ఉన్నాయి, సర్టిఫికెట్లు లేని వారు ఎంతమంది అలాగే యూఐడీ కార్డులు కలిగిన వారి వివరాలను సేకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా తమ వంతు కృషి చేపడుతామని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ సర్వేలో మండల మహిళా సమాఖ్య సీసీ ఎల్లయ్య, సీఏ స్వరూప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం....

కరీంనగర్ టూటౌన్,ప్రభాతవార్త: భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరీ విముక్తి కోసం, గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లోని ఆ మహానీయురాలు విగ్రహానికి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళుల ర్పించారు.అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, హక్కుల కోసం పోరాడే సంకల్పం, సమాజ శ్రేయస్సు కోసం నిబద్ధతతో పనిచేయాలనే సందేశాన్ని చాకలి ఐలమ్మ జీవితం అందిస్తోందన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)..

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త :వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.జమ్మికుంట పట్టణంలో గురువారం చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక అని కొనియాడారు. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు కొలుగూరి సురేష్,ఫిరోజ్, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్ రజక సంఘం అధ్యక్షులు వరంగంటి సదానందం,బూరుగుపల్లి రాము,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ..వావిలాలలో...చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలనిజమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలోచాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్



కొండ అర్జున్ గౌడ్, నగరం,నాగారం, పాపక్కపల్లి గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి ఓదెలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. ..సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో... సిపిఎం పార్టీ జమ్మికుంట మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్,సిపిఎం పార్టీ జమ్మికుంట టౌన్ కార్యదర్శి దండిగారి సతీష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వారు మాట్లాడుతూభూమి కోసం,భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన గొప్ప మహిళా యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారుతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ఆమె పటిమ మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, గోపాల్, రెడ్డి, సందీప్, అన్వేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి : సీఐ నవీన్

కమలాపూర్: ప్రభాత వార్త. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని కమలాపూర్ సీఐ నవీన్ సూచించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు.గణేష్ మండపాల్లో విద్యుత్ వైరింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సరైన ఎర్తింగ్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టమ్స్ పూర్తిగా నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపర చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి మండపం లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, పరా వ్యవరణాన్ని దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే విని యోగించాలని సూచించారు. ఊరేగింపులు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు .నిమజ్జన సమయంలో పోలీసులు సూచించిన మార్గాల్లోనే వెళ్లాలని, లోతైన నీటిలోకి వెళ్లకుండా



జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ నవీన్ కోరారు.

బిఆర్ఎస్వీ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తారని భయంతో బిఆర్ఎస్ నాయకులను గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకి అక్రమంగా అరెస్టు చేసి జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గానీ, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గానీ, ఎమ్మెల్యే గానీ ఎలాంటి కార్యక్రమానికి పిలుపునివ్వకపోయినా బిఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య రేవంత్ రెడ్డి పరిపాలన చేతకాక ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను నొక్కడం అరెస్టు చేయడం అంటే పిరికిపంద చర్య అన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు స్కూటీలు, నిరుద్యోగభృతి, రెండు లక్షల ఉద్యోగాలు, ఇంటర్ పాస్ అయితే 10000, డిగ్రీ పాస్ అయితే 20,000 కేటగిరీని బట్టి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, అలాగే అన్ని వర్గాల ప్రజలకు



మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను 100 వంద రోజులలో నెరవేరుస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి1000 రోజులు గడుస్తున్న నెరవేర్చక పోగా ప్రభుత్వం ఫెయిల్ అయిపోయిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అరెస్టు చేసి ప్రతిపక్ష హోదాను ఉద్యమాలను అణచివేయలేరని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులను తెలంగాణలో తిరగనివ్వకుండా చేస్తామని, హామీలు నెరవేరే వరకు మా పోరాటం ఆగదని కొమ్ము నరేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు నల్లగాశ హరీష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రజలందరికీ ఆదర్శం మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ స్ఫూర్తి ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచిందని మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని కొనియాడారు. రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ అధ్యక్షతన పట్టణంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ తో పాటు పట్టణ సిఐ కరుణాకర్ హాజరై, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు కొండపాక శ్రీనివాస్ తో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఐలమ్మ అన్యాయాన్ని ఎదిరించి తన హక్కుల కోసం వెనుకడుగు వేయకుండా పోరాడిన ధీరవనిత అని, తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిన ఆమె జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకొని సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోయాల్కర్ భారతి, సొల్లు సునీత, వెంకన్న, రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, నాయకులు కొలిపాక సారయ్య, నల్ల బాలరాజు, కొలిపాక శంకర్, సుంకరి రాజమౌళి, కొలిపాక పోచయ్య, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక రవి, ప్రజా సంఘాల నాయకులు జనార్దన్, తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, వేల్పుల ప్రభాకర్, రత్నం, కొలిపాక సమ్మయ్య, సొల్లు బాబు, చిలకమర్రి శ్రీనివాస్, కొండపాక పవన్ కుమార్, కే. క్రాంతి కుమార్, కొలిపాక రంగయ్య, సైదాపూర్ మాజీ ఎంపిపి వెంకట్రాజం తదితర యువజన, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యావంతులు, మహిళలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో... గురువారం హుజురాబాద్ మండల కేంద్రంలో గల గ్రంథాలయంలో నందు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గ్రంథాలయానికి వచ్చిన పాఠకులు ఆమె ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

హుజూరాబాద్ వార్త



ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం..

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త :జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) మాట్లాడుతూ వార్డు ప్రజలు కాకుండా పట్టణ పరిధిలోని ఎవరైనా ఈ యొక్క క్యాంప్ లో పరీక్షలు చేయించుకోవచ్చునని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు. ఎయిడ్స్ బారిన పడినవారిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం ఈ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి రాము,డాక్టర్ మొహోన్నత, సూపర్వైజర్ సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం మంజుల,రజిత, ఆశ వర్కర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సేవాదళ్ నూతన అధ్యక్షుల నియామకం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో సేవాదళ్ నూతన అధ్యక్షుల నియామకాలను చేపట్టారు. ఇందులో భాగంగా హుజురాబాద్ టౌన్ ప్రెసిడెంట్‌గా రాచర్ల రాజ్ కుమార్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్‌గా మేకల మల్లేశంలను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ అధ్యక్షులు... నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబుకు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మేకల తిరుపతి, సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, కౌన్సిలర్లు సొల్లు బాబు, ఖాలీద్, బొరగాల మొగిలి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు మొలుగురి సదానందం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డీజేలు, బాణసంచాపై పూర్తి నిషేధం



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గణేష్ విగ్రహాల ఆగమన సమయంలో డీజేల ఏర్పాటు, అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టమ్స్, అలాగే బాణసంచా కాల్చడంపై పూర్తి నిషేధం విధించినట్లు హుజురాబాద్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉత్సవ నిర్వాహకులకు, స్థానిక ప్రజలకు పలు సూచనలు చేశారు. గణేష్ విగ్రహాల ఆగమన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేసిన ఆయన.. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా డీజేలు ఏర్పాటు చేసినా, ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేడుకల సమయంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా మంటప నిర్వాహకులు, ప్రజలందరూ పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు.

ఐపీఎస్ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డుల పంట

అభినందించిన చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

సుల్తానాబాద్, ప్రభాతవార్త : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ.. వారి ప్రతిభను వెలికితీయడంలో విశేష కృషి చేస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. పెద్దపల్లి జిల్లా ట్రాస్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నవ్య, విజయ, అక్షరలను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ట్రాస్మ జిల్లా నాయకుల చేతుల మీదుగా వారికి పురస్కారాలు అందజేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేయడంతోపాటు.. వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయడం వంటి సేవలను గుర్తించి వీరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయుల కృషికి లభించిన ఈ గుర్తింపు విద్యారంగంలో వారు అందిస్తున్న సేవలకు నిదర్శనమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న నవ్య, విజయ, అక్షరలను ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ



అభినందించారు. ఉపాధ్యాయుల ప్రతిభకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించడం పాఠశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని.. ఇదే స్ఫూర్తితో మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని ఆకాంక్షించారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.



ఐలమ్మ ఆశయాలను
సాధించే వరకు పోరాటం ఆగదు

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించే వరకు రజకుల పోరాటం ఆగదని రజక సంఘం నాయకులు స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్‌లో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని గురువారం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనలో, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డిపై చాకలి ఐలమ్మ సాహసోపేతమైన పోరాటం చేశారని, ఆమె ధైర్యసాహసాలు మహిళల్లో నూతన చైతన్యం నింపాయని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రగామిగా నిలిచిన వీరనారి ఐలమ్మకు సముచిత గౌరవం దక్కాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంలోని ట్యాంక్‌బండ్ పై తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలని, అలాగే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి తమ సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రజక సంఘం తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దమనిషి బొడ్డుపల్లి రామ్మూర్తి, గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, 12వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డుపల్లి జగదీష్, సామాజిక కార్యకర్త భూతగడ్డ సంపత్, మంద భాస్కర్, బొడ్డుపల్లి అశోక్, కృష్ణ, రాచమల్ల సతీష్, పవనూరి లక్ష్మయ్య, గుడికందుల శ్రీనివాస్, ఎలా పోతారం మొగిలి, నరసయ్య, బొడ్డుపల్లి మొండయ్య, మహేష్, శ్రీనివాస్, మధునయ్య, గండు రంగయ్య, బొడ్డుపల్లి మోహన్, ముత్తునూరి మల్లికార్జున్, శ్యాంసుందర్, పవన్, ముక్కెర రాజేశం, బొడ్డుపల్లి సంతు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు : శ్రీకాంత్ గౌడ్

ఓదెల,ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మడక గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్‌ను తెల్లవారుజామున 5 గంటలకు పొత్కపల్లి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారని తెలిపారు. అలాగే విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.12 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయ లేరని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అతని వెంట యూత్ నాయకులు వెంకటేష్ , గడ్డం అజయ్ లు ఉన్నారు





ఓదెలలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఓదెల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తో పాటు పాలకవర్గ సభ్యులు గ్రామ కార్యదర్శి సంగం సభ్యులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన పోరాటం, ధైర్యసాహసాలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, గ్రామ కార్యదర్శి వెంకట లక్ష్మణ్, ఉప సర్పంచ్ శ్రీలత గోపతి ప్రవీణ్, వార్డు సభ్యులు చింతం విజయ కుమారస్వామి, అప్పని తిరుపతి, వివిధ కుల సంఘాల అధ్యక్షులు కానిగంటి శంకరయ్య, నాగపురి రవి, రాచర్ల రమేష్, మెరుగు రంగన్న, రామంచ అనిల్, చెరుకు శ్రీనివాస్, వంగరి చందు, తీర్థాల కుమార్, రామినేని రాజేంద్రప్రసాద్ రజక సంఘం అధ్యక్షుడు పైడిపల్లి రమేష్, ఉపాధ్యక్షుడు శాతల్ల విష్ణు, సంఘం పెద్దలు మెడిచాల్మెల చందయ్య, రామడుగు వెంకటేష్, మడికొండ వీరయ్య, రామస్వామి, శ్రీనివాస్,రవి, సమ్మయ్య, మల్లయ్య, కుమార్, మడికొండ రాకేష్, రామడుగు శ్రీనివాస్, శతల్ల వెంకటేష్, ఎలబోతారం శ్రవణ్, మడికొండ వెంకటేష్, రామడుగు బుచ్చయ్య, రామడుగు చందయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలి

పెద్దపల్లి గాయత్రి కళాశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటంలో అసాధారణ ధైర్యం ప్రదర్శించిన వీరవనిత చాకలి ఐలమ్మ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నిజాం కాలంలో విష్ణూర్ దేశ్‌ముఖ్, రామచంద్రారెడ్డి అణచివేతకు వ్యతిరేకంగా నిలబడి చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చారిత్రాత్మకమని తెలిపారు. భూస్వాముల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని తన హక్కులను కాపాడుకున్న ఐలమ్మ తెగువ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని వెల్లడించారు. విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను, పోరాట స్ఫూర్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంఏ సమద్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



నష్టపరిహారం.. ఉద్యోగం కల్పించాకే భూములిస్తాం

ఎన్‌టీపీసీకి మొగల్‌పహాడ్ రైతుల స్పష్టీకరణ

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: నష్టపరిహారం, ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పించిన తర్వాతే తమ భూములను ఎన్‌టీపీసీకి అప్పగిస్తామని మొగల్ పహాడ్ గ్రామ రైతులు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎన్‌టీపీసీ జీఎం (టీఎస్)కు వినతిపత్రం సమర్పించారు.1982లో బూడిద చెరువు నిర్మాణం కోసం ఎన్‌టీపీసీ తమ గ్రామ భూములను సేకరించిన సమ యంలో నష్టపరిహారం, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా నేటికీ అమలు కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మిగిలిన భూముల్లో సుమారు 606 ఎకరాలను ఎన్‌టీపీసీ అవసరాల కోసం గుర్తించి మోకా కబ్జా సర్వే నిర్వహించినట్లు తెలిపారు. సర్వేలో సాగు చేస్తున్న రైతులను గుర్తించినందున, గతంలో జరిగిన అన్యాయం పునరావృతం కాకుండా తగిన నష్టపరిహారం, ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పించిన తర్వాతే భూములు తీసుకోవాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే భూములు అప్పగించబోమని రైతులు స్పష్టం చేశారు.



ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందజేత

ఎన్టీపీసీ,ప్రభాతవార్త: మేకల శ్రీధర్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆయన సహకారంతో శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో విలేజ్ రామగుండం ప్రభుత్వ పాఠశాలకు రూ.20,800 విలువైన సౌండ్ సిస్టమ్‌ను గురువారం అందజేశారు. విద్యార్థులకు టైలు తదితర సామగ్రిని కూడా అందించారు.ఈ సందర్భంగా శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ.. పాఠశాలలో కొంతకాలంగా మైక్ సెట్ లేక ప్రార్థనా కార్యక్రమాలు, జాతీయ పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ట్రస్టీ అధ్యక్షుడు కంకటి రవిగౌడ్ మాట్లాడుతూ.. పుట్టినరోజు అంటే హంగూ ఆర్భాటాలతో జరుపుకోవడం కాకుండా, సేవా కార్యక్రమాల ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగు నింపడమే గొప్ప విషయమన్నారు. ఈ సేవా స్ఫూర్తి మరెందరో దాతలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పైడ సాయి కుమార్, జూల విజయ్‌కుమార్, రమేష్, ప్రధానోపాధ్యాయుడు గడ్డం చంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎంఎల్ఎ విజయరమణ



పెద్దపల్లి, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీ హాల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను స్వాగతిస్తూ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ కలిసి పాల్గొన్నారని తెలిపారు.

స్వతంత్ర భారత చరిత్రలో మోడీదే అత్యుత్తమ పాలన

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

చొప్పదండి,ప్రభాతవార్త: నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సేవాసుపరిపాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపుమేరకు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ, మండలంలోని అన్ని గ్రామాలలో విస్తృతంగా చేయాలని, ఈ 25 సంవత్సరాలలో మోదీ గారు భారతీయ జనతా పార్టీ తీసుకువచ్చినటువంటి గుణాత్మక మార్పులను ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు తీసుకోవాలని నరేంద్ర మోడీ చేసినటువంటి సంక్షేమ పథకాలను మరియు దేశంలో తీసు కొచ్చినటువంటి మార్పులను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది మండల అధ్యక్షులు మొగిలి మహేష్, పట్టణ అధ్యక్షుడు చిల్లా శ్రవణ్ కుమార్, 13వ వార్డు కౌన్సిలర్ జిట్టా కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివ శేఖర్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము రమేష్ యజ్ఞ సురేష్,మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు గన్ను నరసింహారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు తడూరి రామ కృష్ణ, సిరిపురం గంగారాం, మండల



కార్యదర్శిలు కాయిత సాయి కృష్ణ , మారుతి పంజాల నిరంజన్ ట్టణ కార్యదర్శి అర్ధవెల్లి శ్రీను, కోటగిరి ప్రశాంత్,పట్టణ బీసీ మోర్చా అధ్యక్షులు అమరగొండ తిరుపతి , పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు మనీష్ రెడ్డి,జాగిరి రాజేందర్ , ఎగుర్ల అంజయ్య ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు వడిపల్లి రాజు, సీనియర్ నాయకులు విలాసాగరం అంజయ్య జక్కుల శంకర్, జొంగోని తిరుపతి గౌడ్, బూత్ అధ్యక్షులు నెల్లి అనిల్, దెయ్యాల శేఖర్, రాపల్లి శ్రీనివాస్, బైర మల్లేష్ బైక్ ఖాన్ రాజు, కనకం శ్రీనివాస్, ఓడ్నాల శశిధర్, మడ్డి పరశురాములు, బండారి సంపత్, దేవసాని రాజేశం తదితరులు పాల్గొన్నారు.

విత్తన విక్రయాల నమోదు గడువు పొడిగింపు

మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్



చొప్పదండి,ప్రభాతవార్త: ప్రిఫర్డ్ 7 వరి విత్తనాల విక్రయాలకు సంబంధించి రైతుల వివరాల నమోదు సంబంధిత అధికారుల ద్వారా వివరాల పరిశీలన ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపా రు. ఈ నేపథ్యంలో మండలం లోని వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని రైతులందరి ప్రెఫర్డ్ 7 వరి విత్తన విక్రయ వివరాలను నిర్ణీత విధంగా నమోదు చేసి, పెండింగ్‌లో ఉన్న వివరాలను పరిశీలించి సెప్టెంబర్ 15లోగా పూర్తి చేయాలని సూచించారు. రైతులు తమ ప్రెఫర్డ్ 7 వరి విత్తన విక్రయాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయడంలో వ్యవసాయ విస్తరణ అధికారు లకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. రైతులు గడువులోగా నమోదు, వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా సహకరిం చాలని మండల వ్యవసాయ శాఖ తరఫున విజ్ఞప్తి చేశారు.

రామాలయానికి భూదానం చేసిన భక్తుడు



మల్యాల ,ప్రభాతవార్త: మల్యాల మండల కేంద్రంలో భారీ ఎత్తున నిర్మించ తలపెట్టిన శ్రీ కోదండ రామాలయం కు 181,50 చదరపు గజాల స్థలాన్ని గురువారం పట్టణానికి చెందిన కరబూజ పెద్దోళ్ల నరసయ్య విరాళంగా భూదానం చేశారు, ఈ మేరకు గురువారం మల్యాల తహసిల్దార్ కార్యాలయంలో భూమిని దేవస్థానానికి రిజిస్ట్రేషన్ చేసినట్లు కోదండ రామాలయం నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఎల్లాల జనార్దన్ రెడ్డి తెలిపారు, ఆలయానికి విరాళంగా భూమిని అందజేసిన నరసయ్యకు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో నేరెళ్ల భూమరెడ్డి, పోతరాజు భూమయ్య, కాలికంటి స్వామి గౌడ్, కరభుజ నాంపల్లి గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు,

క్షేత్రస్థాయిలో బీఎస్పీని బలోపేతం చేయాలి

పార్టీ జిల్లా సమావేశంలో నేతల పిలుపు



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: కాన్షీరాం ఆశయ సాధనకు అనుగుణంగా గ్రామ స్థాయి నుంచి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని పార్టీ అదిలాబాద్ జోన్ 1 ఇన్‌ఛార్జి నిషాని రామచంద్రం, జిల్లా అధ్యక్షుడు కొమ్మాట అశోక్ పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్లలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ, బూత్ స్థాయి కమిటీలను పటిష్ఠం చేయాలని సూచించారు. త్వరలో జరగనున్న కాన్షీరాం వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగుందుల వెంకన్న, నాయకులు మహేశ్, మంచికట్ల రమేశ్, గడ్డం మధుసూదన్ పాల్గొన్నారు.



పంటల సస్యరక్షణ చర్యలపై అవగాహన

మల్యాల , ప్రభాతవార్త: మల్యాల మండలంలోని రాజారాం, నూకపల్లి , పోత్నూర గ్రామాల్లో గురువారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త విజయ్ భాస్కర్, సాయినాథ్, వ్యవసాయ అధికారి చంద్రదీపక్ లు వరి, పత్తి ,పసుపు,కంది ,మొక్కజొన్న విత్తిన పొలాలలో క్షేత్ర సందర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయా పంట లలో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. వరి పొలము లో కాలిబాటలు తీయడం ద్వారా చీడపీడల నియంత్రణ సాధ్యమవుతుందని, కాండం తోలుచు పురుగు నివారణకు 2 గ్రాముల కారాప్ హైడ్రో క్లోరైడ్ ఒక్క లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అలాగే చౌడు ఉన్న వరి పొలాలలో పిలుకలు, మొక్కలు చనిపోతున్నందున ఈ వరి పొలాల నుంచి నీరు తీసివేసి ఆరబెట్టవలెనని సూచించారు, కార్యక్రమంలో సర్పంచ్ గోదాదేవి, సింగిల్ విండో చైర్మన్ కొల్లూరి గంగాధర్, ఏఈఓ శ్రీనివాస్, నవీన్, శ్రీనివాస్ ,గంగారావు ,రాజేష్ ,ఆదిరెడ్డి ,తిరుపతి అభ్యుదయ రైతులకు పాల్గొన్నారు,

నిషేధిత భూముల జాబితాపై సమగ్ర విచారణ జరపాలి

మల్యాల, ప్రభాతవార్త; తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలో భారీ స్థాయిలో అక్రమాలు, తప్పిదాలు జరిగాయని, పైగా స్వయానా మంత్రి శ్రీనివాస్ రెడ్డి పేర్కొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మల్యాల మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం అన్నారు, గురువారం బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు, మల్యాల మండలంలోని 22ఏ జాబితాలో జరిగిన అక్రమ చేర్పులపై సమగ్ర విచారణ జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, కార్యక్రమంలో సర్పంచులు గడ్డం నడిపి మల్లేశం. చీకట్ల లత.సీనియర్ నాయకులు బొట్ల ప్రసాద్. మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్.ఉప సర్పంచులు కొక్కెర మల్లేశం వినోద్ గౌడ్. ప్రధాన కార్యదర్శి పొన్నం సాయికుమార్. ఉపాధ్యక్షులు కొను శ్రీనివాస్. గుగ్గిల గంగరాజు. బీజేవైఎం మండల అధ్యక్షుడు గౌతమ్ కుమార్. కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు సామ మైపాల్. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బొమ్మన పరమేష్. నాగరాజ్. కట్ట జ్యోతి. అవుదుర్తి రమా. గంగారం పాల్గొన్నారు

మల్యాలలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

మల్యాల, ప్రభాతవార్త:

భూమి కోసం, భుక్తి కోసం దొరల అహంకారాన్ని ఎదిరించి, నిరుపేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని గురువారం మల్యాల్లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బ్లాక్ చౌరస్తాలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, కార్యక్రమంలో నాయకులు కనగర్తి నరేష్, పోచంపల్లి లక్ష్మీనారాయణ, మంద రమేష్, కోరేపు భూమేశ్వర్, జగిత్యాల లక్ష్మీనర్సయ్య, కనగర్తి అంజయ్య, మల్లయ్య,కనగర్తి బాలరాజ్, కోరేపు వెంకటేష్, అంజయ్య పాల్గొన్నారు

చొప్పదండి వార్త



అంజన్న ఆలయంలో అధికారుల తీరు మారాలి

మానాల సర్పంచ్ బలమూరి పాపారావు



మల్యాల, ప్రభాతవార్త : కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఇటీవల ఎమ్మెల్యే సత్యం చేతుల మీదుగా జరిపిన నూతన వాహన పూజల షెడ్డు నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ఆలయ అధికారులు తమను పిలిచి, కార్యక్రమ వేదికపై ఆహ్వానించ కపోవడం విడ్డూరంగా ఉందని మల్యాల మండలం మానాల గ్రామ సర్పంచ్ బల్మూరి పాపారావు ఆవేదన వ్యక్తం చేశారు, సుమారు 50 లక్షల ఖర్చుతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్న భారీ వాహన పూజల షెడ్డు భూమి పూజ కార్యక్రమానికి సర్పంచ్లను ఆహ్వానించిన ఆలయ అధికారులు భూమి పూజ అనంతరం ఎమ్మెల్యేతో ఏర్పాటు చేసిన సమావేశ వేదికపై మండలంలోని సర్పంచులను ఆహ్వానించకపోవడం ఏమిటని ప్రశ్నించారు, భూమి పూజ శిలాఫలకం కూడా అధికారులు ఏర్పాటు చేయకపోవడం సరికాదని, కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధిలో తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ఇప్పటికైనా ఆలయ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని సర్పంచ్ పాపారావు కోరారు,

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సెంటర్ తనిఖీ

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి నియోజకవర్గం కేంద్రమైన మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సెంటర్ ను గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకడే తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు నమోదు చేసుకొని వారు సెంటర్ కు రాక వారి వివరాలను పరిశీలించారు. బూతు లెవెల్ అధికారులు ఓటర్లకు జారీ చేసిన నోటీసులు జారీపై, సంబంధిత నోటీసు పొందిన ఓటరు సమర్పిస్తున్న వివరాలపై పూర్తిస్థాయిలో పరిశీలించి పాలు సూచనలు సలహాలు ఇచ్చారు. నోటీసులో ఉన్నటువంటి స్పష్టంగా పేర్కొన బడిన ఆక్షేపణలకు సంబంధించిన దస్తావేజులను మాత్రమే ఓటరు, సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేసి ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నవీన్ కుమార్, కమిషనర్ కీర్తి నాగరాజు, బూతు లెవల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, వార్డుల అధికారులు, ఈతర సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యలపై ప్రజలతో మమేకమైన చైర్పర్సన్

చొప్పదండి,ప్రభాతవార్త: పట్టణంలోని ఒకటో వార్డులో గురువారం చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వీధి వీధి నీ పర్యటిస్తూ ప్రజలతో మమేకమై వారిని పలకరిస్తూ సమస్యలపై ఆరా తీశారు. సందర్భంగా వార్డు ప్రజలు పాలు సమస్యలను చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. అత్యవసర అవసరాలను తక్షణమే తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్ పేర్కొన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీ తోపాటు ఇతర సమస్యలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని సరిత పేర్కొన్నారు.



మల్యాలలో ఉచిత ప్రభుత్వ వైద్య శిబిరం

చందుర్తి :ప్రభాతవార్త

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో చందుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశానుసారం మండల వైద్యాధికారి నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు. జ్వరాలు ప్రబలుతున్నాయన్న నేపథ్యంలో ముందస్తుగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఎంఎల్ హె చ్ పి రేణుక పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మందాల శారద



అబ్రహం, పంచాయతీ కార్యదర్శు నరేందర్ వైద్య సిబ్బంది వరలక్ష్మి. లావణ్య ఆశా కార్యకర్తలు మంజుల. భాగ్య. సురేఖ. ఎస్తేరా పాల్గొన్నారు

మర్రిగడ్డలో పోషణ మాసం కార్యక్రమం

హాజరైన సిడిపిఓ. సర్పంచ్

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సెప్టెంబర్ 9 తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు పోషణ మాసం కార్యక్రమం జరుగుతుండగా ఇందులో భాగంగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సౌందర్య పోషణ మాసం యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయలు మొలకెత్తిన విత్తనాలు పల్లీలు. బెల్లం తో పాటుఅన్ని రకాల కూరగాయలల్లో లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు.40 సంవత్సరాలు దాటిన తర్వాత శరీరంలో వచ్చే



మార్పులకు అనుగుణంగా మంచి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. బాలమృతంతో ఎన్నో రకాల వంటలు చేసుకుని పిల్లలకు ఇవ్వవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి, శంకరమ్మ గ్రామ సర్పంచ్ దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి. అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి పిల్లల తల్లులు పాల్గొన్నారు,

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

చందుర్తి: ప్రభాతవార్త

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని కొనియాడారు.భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలు, పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పులి సత్యం గౌడ్. సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్. సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్.బిజెపి మండల అధ్యక్షులు మొకిలే



విజేందర్ నాయకులు మార్త సత్తయ్య.బత్తుల కమలాకర్. సిరికొండ శ్రీనివాస్. చిర్రం తిరుపతి. నర్స య్య. సతీశ్, గంగాధర్, మల్లయ్య..దేవరాజ్, వెంకటేష్, బాలయ్య, సుద్దాల తిరుపతి, సుద్దాల రామచంద్రం, లింగంపల్లి గంగారాజు.లింగంపల్లి దేవయ్య, శ్రీకాంత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



వేద విద్యలో విద్యార్థుల ప్రతిభకు ప్రశంస

వేములవాడ ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రాజరాజేశ్వర వేద పాఠశాల విద్యార్థులు వివిధ వేద పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని సరిపల్లె, రాజమహేంద్రవరం, పిఠాపురంలో ఇటీవల నిర్వహించిన సామవేద పరీక్షల్లో ఐదుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించారు.ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారిలో కే. లక్ష్మీ నరసింహ శర్మ (మంథని), ఎస్. వినాయక శర్మ (కరీంనగర్), ఎం. షణ్ముఖ శర్మ (మెట్‌పల్లి), ఆర్. షణ్ముఖ శర్మ (జమ్మికుంట), ఏ. సత్యనారాయణ శాస్త్రి (వేములవాడ) ఉన్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యను అభ్యసించి వేద విద్యలో నైపుణ్యం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వేద పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ వంశీ మోహన శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి మహారాష్ట్ర భక్తుడి చేయూత..



వేములవాడ ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి, ఆలయ విస్తరణ పనులకు మహారాష్ట్రకు చెందిన భక్తుడు రూ. 51,111 విరాళంగా అందజేశారు. మహారాష్ట్రలోని పర్భణికి చెందిన మనోజ్ ప్రకాష్ రావు ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో అకౌంట్ అడ్వైజర్ ఆగమ రావుకు నగదును అందజేశారు.అనంతరం దాత శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు, అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.



కేజీబీవీని సందర్శించిన బాలికల అభివృద్ధి అధికారి

ప్రభాత వార్త కోనరావుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) కోనరావుపేటను బాలికల అభివృద్ధి అధికారి (బిడినివీ) సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, భోజనశాలను పరిశీలించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థినులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.పాఠశాల ప్రాంగణంలో నాబార్డ్ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను పరిశీలించి, వాటి పురోగతిని సమీక్షించారు.అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు విలువైన సూచనలు చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం విషయంలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఇంద్ర ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

యు జి సి నెట్ లో సత్తా చాటిన బూరుగుపల్లి యువకుడు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన కమటం రాజు 2026 జూన్ యూజీసీ నెట్ పరీక్ష ఫలితాలలో 88 మార్కులు సాధించి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ ఎలక్ట్రానిక్ సైన్స్ కి అర్హత సాధించారు. తెలంగాణ రాష్ట్రం నుండి పి హెచ్ డి ఇన్ ఎలక్ట్రానిక్ సైన్స్ కి ఒక్కడే క్వాలిపై అయినట్లు తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించడం పట్ల పలువురు గ్రామస్తులు మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

వేములవాడ వార్త



సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి.

వేములవాడ ప్రభాతవార్త:

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకుడు ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో తిప్పాపురం హనుమాన్ ఆలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, గతంలో అధికారంలో ఉన్న, ప్రస్తుతం అధికారంలో ఉన్న రెండు పార్టీలు దొంగ నాటకాలతో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేకపోతున్నాయని విమర్శించారు.రానున్న రోజుల్లో ప్రజలు ఆలోచించి బీజేపీని ఎంచుకునే రోజులు ముందున్నాయని ప్రతాప రామకృష్ణ అన్నారు. మరో రెండేళ్లలో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.తెలంగాణ విమోచన పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అనంతరం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక తహసీల్దార్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, నాయకులు రేగుల శ్రీకాంత్, పిన్నింటి హనుమాన్లు, గుడిసె మనోజ్, బిల్లా కృష్ణ, కటకం శ్రీనివాస్, జవ్వాజి రాజశేఖర్, సాయి కృష్ణ, అన్నం నరసయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి.

బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజి

ప్రభాత వార్త కోనరావుపేట

తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ కోనరావుపేట బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ,ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాలాజీ, మాట్లాడుతూ.. హైదరాబాద్ విమోచనలో కీలకపాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు హైదరాబాద్ లో భారీ "స్టాట్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ" విగ్రహాన్ని నిర్మించాలని, హైదరాబాద్ లో తెలంగాణ విమోచన మ్యూజియం ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో విమోచన స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేయాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ విమోచన చరిత్ర, అజ్ఞాత వీరుల అధికారిక జాబితాను చేర్చాలని డిమాండ్ చేశారు.అమరవీరుల త్యాగం, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బైరిగోని సురేష్ గౌడ్, ఎక్కలదేవి జలందర్ యాదవ్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు తీగల జయశ్రీ, ఎస్టీ మోర్చా అధ్యక్షులు అజ్మీరా వినోద్, జిల్లా అధికార ప్రతినిధి సుధాగోని నిశ్చిత, సీనియర్ నాయకులు జింక వెంకటి, తీగల రవీందర్ గౌడ్, కిట్టు, తంగళ్లపెల్లి రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం మహేష్, చౌటుపల్లి వెంకటి, పిల్లి వెంకటేష్, బాలరాజు, వేల్పుల మహిపాల్, సుధాగోని సాయికృష్ణ, జిన్నా రమేష్, మోత్కుపల్లి ప్రశాంత్, అంకంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ స్వరాజ్య స్థాపనలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకం

కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం

నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్స్ ఫోరం నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త: గ్రామ స్వరాజ్య స్థాపనలో, స్థానిక సంస్థలను బలోపేతం చేయడంలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం పేర్కొన్నారు. ముత్తారం వార్డు మెంబర్స్ ఫోరం ముత్తారం మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుక్కల చంద్రమోళి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన మల్యాల లక్ష్మి దేవేందర్‌లకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు తూటి రజిత రఫీ, రాపెల్లి రామన్న, తాటిపాముల వాకులారాణి శంకర్, మాజీ ఉపసర్పంచ్ కలవేన శ్రీనివాస్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.వి. చారి, నూనేటి కృష్ణ, అనుము



గోపాల్, అమ్ము రవి, వేల్మరెడ్డి సంజీవరెడ్డి, రాపెల్లి సురేందర్, గుడి రాములు, కలవేన గరుడాచలం, మూడేడ్ల మధుకర్, అలుగం రాజేశం, గడ్డం విద్యాసాగర్, అలుగం పాపయ్య, ఆకుల చిన్ను, కుక్కల శ్రీకాంత్, తాడవేన సంతు, ముదురుకొల్ల నగేష్, గుడికందుల కుమార్, చల్లా సదయ్య, చల్ల కుమార్, మీన్నపురం మల్లేష్, సట్ల శ్రీనివాస్, సట్ల శంకర్, తుండ్ల కొమురయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జిల్లా రజక సంఘం సమన్వయ కర్త నాగెల్లి

రామగిరి ప్రభాతవార్త : వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య అన్నారు. రామగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వ ద్దరామగిరి మండల రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్దపెల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పోరాట చరిత్రలో వీరనారి అప్పటి సామాజిక, ఆర్థిక అసమానతలను, భూస్వాము ల దోపిడీని, వెట్టి చాకిరీ వంటి దురాచారాలను ధైర్యంగా ఎదిరించారనీ ఆమె కిష్టాపురం ప్రాంతంలో జన్మించి, పాలకుర్తిలో జీవించారన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మదసి శ్రీనివాస్, రజక సంఘం విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బండి రంజిత్ కుమార్ మండల అధ్యక్షుడు ధర్మల రాజయ్య, పట్టణ అధ్యక్షులు పొన్నం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య, వార్డు సభ్యులు పొన్నం మణి, చెలికట్ల మల్లేష్, కోదూరుపాక భీమయ్య, ఉల్లగుల రాజయ్య, కొల్లూరి రాములు, బండి అంకుల్, ఎదుల్ల సదయ్య, ఐలయ్య, జంగపల్లి లింగయ్య, మాదాసి రాజయ్య, ధర్మముల భూమయ్య, మరియు నాయకులు ఇసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

జేఎన్టీయూ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

రామగిరి ప్రభాతవార్త: మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో వనిచేస్తున్న ఇఎస్ఐ లబ్దిదారులకు గురువారం ఉచిత వైద్య శిఖిరం నిర్వహించారు. కరీంనగర్ కు చెందిన ఫార్చూన్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిఖిలాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయకుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఇఎస్ఐ లబ్దిదారులకు బిపి, షుగర్, ఇసిజి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అబ్దిదారులకు ఇఎస్ఐ సేవలు ఎలా ఉపయోగించుకోవాలో సిబ్బందికి అవగాహన కల్పించారు. 150 మంది లబ్దిదారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎల్లండి వినయ్ అకృతి, ఆసుపత్రి మేనేజర్ గణవెల్లి గణేష్, వైద్య సిబ్బంది, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సింగిళి కృష్ణారెడ్డి, డిస్పెన్సర్ ఇంచార్జ్ బాసాని రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.





నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

మంథని ప్రభాతవార్త:

మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల నిర్వహణ, విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలపై గణేష్ విగ్రహ నిర్వాహకులతో పోలీసులు గురువారం సమావేశం నిర్వహించారు. మంథని సీఐతో కలిసి ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మంథని తహసీల్దార్, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి గణేష్ మండపం, ఊరేగింపుకు సంబంధించిన సమాచారాన్ని పోలీసుపోర్టల్ .టిఎస్ పోలీస్ గౌట్ ఇన్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అలాగే గణేష్ మండపాల వద్ద రాజకీయ నినాదాలు, మద్యం, లక్కీ డిప్‌లు, బలవంతపు చందాల వసూళ్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు. విగ్రహాల నిమజ్జనం అధికారులు సూచించిన స్థానిక చెరువులోనే నిర్వహించాలని, ఒక్కో విగ్రహానికి ఒక్క వాహనం మాత్రమే వినియోగించాలని సూచించారు. నిమజ్జన వాహనాలపై డీజేలు, స్పీకర్లు ఏర్పాటు చేయరాదని తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతా వరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు.

జాతీయస్థాయి హ్యకథాన్ పోటీల్లో సత్తా చాటాలి

జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్

రామగిరి ప్రభాతవార్త జాతీయస్థాయి హ్యకథాన్ పోటీల్లో గెలుపొంది సత్తా చాటాలని మంథని జేఎన్టీయూ వైస్ ప్రిన్సిపల్ ఎం. ఉదయ్ కుమార్ అన్నారు. గత రెండు రోజులుగా మంథని జెఎన్ యు ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న అంతర్గత హ్యాకథాన్ పోటీలు గురువారం ముగిశాయి. అంతర్గత హ్యకథాన్ పోటీల్లో 40 టీంలు పాల్గొన్నాయి. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఐదు టీంలు జాతీయ స్థాయి హ్యకథాన్ పోటీలకు ఎంపికయ్యాయి. మొదటి బహుమతి ఇందు వర్షిణి టీం, రెండవ బహుమతి స్వాతి టీం, మూడవ బహుమతులను మణికుమార్, అదిత్య చారి, మహా వర్షణ్ టీంలు దక్కించుకున్నాయి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అండ్ స్పోక్ అజ్మీరా నరహరి, డిపార్ట్మెంట్ సమన్వయకర్తలు విద్యా సాగర్, శ్రీలత, వై.సంతోష్, మధు, తిరుపతి, శ్రీధర్, మహేందర్, విద్యార్థి కోఆర్డినేటర్స్ నిఖిత్, నిఖిల్, గౌస్ ఖాజా, మానస, సాయిశరణ్య, జ్యూరి సభ్యులు రాజేష్ కుమార్, జి శ్రీకాంత్, పి . స్వప్న హరిప్రియ, సిహెచ్ గజేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.



మంథని వార్త



ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : మాజీ ఎంపీపీ అత్త చంద్రమోళి

ముత్తారం, ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించారని, ఆమె అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని మాజీ ఎంపీపీ అత్త చంద్రమోళి పిలుపునిచ్చారు. ముత్తారం మండలం లక్కారం గ్రామంలో గురువారం మాజీ ఎంపీపీ, స్థానిక సర్పంచ్ అత్త చంద్రమోళి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి దిలీప్, ఉప సర్పంచ్ సల్లూరి రాజ్ కుమార్, వార్డు సభ్యులు నరేష్, ప్రసాద్, కొమురయ్య, స్రవంతి, శ్రీకాంత్, కోమలత, సంపత్, స్వప్న, రవి, పద్మ, శంకర్, రాజా బాబు, గ్రామస్థులు సదానందం, రాజ్ కుమార్, కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నోటీస్‌లకు స్పందించకుంటే... ఓటు గల్లంతు

ఆధారాలతో హాజరు కావాలి తహసీల్దార్ సుమన్

రామగిరి ప్రభాతవార్త కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఆర్ఆర్) ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్పందించా లని రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్ సూచించారు. నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలతో హియరింగ్‌కు హాజరు కావాలని కోరారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు తహసీల్దార్ పర్నంది సుమన్ హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కొనసాగించే ఉద్దేశంతో నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి పేరు, ఓటరు పేరు, వయస్సు తదితర వివరాల్లో తేడాలు ఉన్నవారు సంబంధిత ఆధారాలను సమర్పించి వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. అలాగే 2002 నాటి ఓటరు జాబితాలో తమ కుటుంబ సభ్యుల వివరాలను మ్యాపింగ్ చేసుకోవాలని తెలిపారు. నోటీసులకు స్పందిం చకుండా, నిర్ణీత గడువు లోగా అవసరమైన పత్రాలు సమర్పించకపోతే ఓటరు జాబితాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత ఆధారాలు, అవసరమైన సర్టిఫికెట్లు, ఫారంతో హాజరుకావాలని అధికారులు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. గ్రామసభలో ఓటర్లు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఓటరు వివరాల సవరణ, అవసరమైన ధ్రువపత్రాలు, హియరింగ్ ప్రక్రియ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్, జీపీఓ పెర్క వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్‌కుమార్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, బత్తిని ప్రశాంత్, కలవెన రవి, నాయకులు సందేవేన కుమార్, ఇజ్జగిరి సంపత్, కొవ్వూరి సురేష్, అమరగొండ శ్రీనివాస్, బోగే సతీష్, బెజ్జాల రాజయ్య, ముడుసు హరీష్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



నీడనిచ్చిన చెట్లకు.. గొడ్డలి వేటు!



గొల్లపల్లి, ప్రభాతవార్త: వృక్షో రక్షతి రక్షితః.. వృక్షాలను రక్షిస్తే అవే మనలను రక్షిస్తాయని పెద్దలు చెబుతారు. చెట్ల సంఖ్య తగ్గిపోవడంతో పర్యావరణ కాలుష్యం పెరిగి, వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఒకవైపు ప్రభుత్వాలు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాయి. మరోవైపు వనమగిత్సవం వంటి కార్యక్రమాల ద్వారా ఏటా కోట్లాది మొక్కలను నాటుతూ వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. అయితే కొందరు అధికారుల తీరును చూస్తే ప్రభుత్వ లక్ష్యాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో చోటుచేసుకున్న చెట్ల నరికివేతే నిదర్శనమని రైతులు, స్థానికులు ఆక్షేపిస్తున్నారు. కొత్తగా మొక్కలు నాటి వాటిని పెంచి సంరక్షించాల్సిన అధికారులు, ఇప్పటికే ఏళ్ల తరబడి పెరిగిన పెద్ద చెట్లను తొలగించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

కొమ్మలకు బదులు.. చెట్లే తొలగింపు?

మార్కెట్ యార్డు ఆవరణలో విద్యుత్ స్తంభాలకు ఇబ్బందిగా ఉన్న చెట్లను తొలగిస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ విద్యుత్ లైన్లకు ఇబ్బందిగా ఉన్న మేరకు కొమ్మలను మాత్రమే తొలగించాల్సి ఉండగా, పెద్ద పెద్ద చెట్లను సైతం పూర్తిగా తొలగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వేప తదితర రకాల చెట్లను పదుల సంఖ్యలో నరికివేసినట్లు వారు పేర్కొంటున్నారు.

అటవీశాఖ అనుమతులపై ప్రశ్నలు

చెట్ల తొలగింపునకు సంబంధిత శాఖల అనుమతులు తీసుకున్నారా? లేదా? అనే అంశంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముందస్తు అనుమతులు తీసుకోకుండానే చెట్లను తొలగించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై అటవీశాఖ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని వారు కోరుతున్నారు.

రైతులకు నీడ కరువు

మార్కెట్ యార్డుకు వివిధ రకాల ధాన్యం విక్రయించడానికి వచ్చే రైతులకు ఎండాకాలంలో ఈ చెట్లు ఎంతో ఉపయోగపడేవని స్థానికులు చెబుతున్నారు.

మార్కెట్ యార్డులో చెట్ల నరికివేతపై విమర్శలు
ముందస్తు అనుమతులు లేకుండానే చెట్ల తొలగింపు?
ఫిర్యాదుతో కదిలిన అటవీశాఖ..
నరికిన చెట్లను పరిశీలించిన అధికారులు

మండే ఎండలో చెట్ల నీడన సేదతీరే అవకాశం ఉండేదని, ప్రస్తుతం పెద్ద చెట్లను తొలగిస్తే భవిష్యత్తులో రైతులకు ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోడౌన్లు, విద్యుత్ స్తంభాలకు ఇబ్బందిగా ఉన్న చోట అవసరమైన మేరకు కొమ్మలను మాత్రమే తొలగించాల్సింది పోయి చెట్లను పూర్తిగా తొలగించడం సరికాదని వారు అంటున్నారు.

సైజులుగా నరికివేత

ఇప్పటికే తొలగించిన చెట్లను పరిశీలిస్తే పెద్ద చెట్లను సైతం ముక్కలు, ముక్కలుగా సైజులుగా కోసిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయని రైతులు చెబుతున్నారు. విద్యుత్ స్తంభాలకు ఇబ్బందిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంపై తమకు అభ్యంతరం లేదని, అయితే అదే కారణంతో పెద్ద సంఖ్యలో చెట్లను పూర్తిగా తొలగించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదుతో కదిలిన అటవీశాఖ

మార్కెట్ యార్డులో చెట్ల నరికివేతపై జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్ఓ)కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదు నేపథ్యంలో గురువారం అటవీశాఖ అధికారులు మార్కెట్ యార్డుకు చేరుకుని ఇప్పటికే నరికివేసిన చెట్లను పరిశీలించినట్లు సమాచారం. ఎన్ని చెట్లు నరికారు, వాటి పరిస్థితి ఏమిటి, చెట్ల తొలగింపునకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాలపై అధికారులు వివరాలు సేకరించినట్లు తెలిసింది.

విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

మార్కెట్ యార్డులో చెట్ల నరికివేతపై అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా చెట్లను తొలగించినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో మిగిలి ఉన్న చెట్లను పరిరక్షించడంతో పాటు, భవిష్యత్తులో చెట్ల తొలగింపుపై కఠిన నిబంధనలు అమలు చేయాలని కోరుతున్నారు.



పోషణ్ మాసం కార్యక్రమంతల్లుల
ఆరోగ్యంతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

పెగడపల్లి, ప్రభాతవార్త: లింగాపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు పోషక విలువలు, ప్రొటీన్లు అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లులతో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని అవగాహన కల్పించారు. చిన్నారులకు సమతుల ఆహారం అందించడం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశెట్టి వీరేశం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు రూప, రమ, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

బుగ్గారం ప్రభావార్త తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానించేలా చేసిన వ్యాఖ్యలను అలాగే దళిత నాయకులను అవమానించిన ఘటనలను నిరసిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్పాంజలి ఘటించి అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం మరియు భారత రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుతమైన రాజకీయ సంస్కృతిని పాటించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు మరియు పార్టీ అభిమానులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.



గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ



గొల్లపల్లి, ప్రభాతవార్త: గొల్లపల్లి, ఇబ్రహీంనగర్ అంగన్వాడీ సెక్టార్ల పరిధిలోని చిలువకోడూర్1, మల్లన్న పేట అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్లు జ్యోతి, జానకి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మజ గర్భిణీ స్త్రీలను ఆరోగ్యపరంగా పరిశీలించారు. గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీనిని నివారించేందుకు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తాజా కూరగాయలు, ఆకుకూరలు, పాలు, పండ్లు, మొలకెత్తిన గింజలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. గర్భధారణ సమయంలో వైద్యుల సూచనలు పాటిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, నర్మద, గంగాభవాని, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం



ధర్మపురి, ప్రభాతవార్త: అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి అన్నారు. ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా గురువారం ధర్మపురి పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహం వద్ద ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక సమానత్వం, రజకుల ఆత్మగౌరవం కోసం ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేముల రాజేష్, కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్,రజక సంఘం మండల అధ్యక్షుడు ర్యాగల నారాయణ, పట్టణ అధ్యక్షుడు కొనపర్తి రాజేందర్, సంఘం నాయకులు కేదార్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకునేది లేదు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి

పెగడపల్లి, ప్రభాతవార్త: దళితులను అవమానించేలా వ్యవహరించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ నాయకులు దళితులపై చేసినట్లు పేర్కొన్న అనుచిత వ్యాఖ్యలు, దళితులు నడిచిన ప్రదేశాన్ని పసుపుతో శుద్ధి చేసిన ఘటనను నిరసిస్తూ గురువారం పెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా కడారి తిరుపతి మాట్లాడుతూ.. కులం పేరుతో ఒక వర్గాన్ని అవమానించడం, వారిని అంటరానివారిగా చూసే విధంగా వ్యవహరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం కల్పించడమే రాజ్యాంగం ఉద్దేశమని తెలిపారు. దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, నాయకులు సంధి మల్లారెడ్డి, ఎలకొండ కృష్ణ హరి, మందపల్లి అంజయ్య, సతీష్ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, తడగొండ తిరుపతి, రాజేశం, సుధాకర్ రెడ్డి, ఆరెల్లి స్వామి, దవ్వు నర్సయ్య, చాట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ప్రోగ్రాం అధికారి తనిఖీ

బాలింతలు, విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన

పెగడపల్లి, ప్రభాతవార్త: జాతీయ క్రిమి కీటక వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్చన గురువారం పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు, ప్రయోగశాల, టీకాల నిల్వ, ఫార్మసీని పరిశీలించి వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు.బాలింతలు ప్రసవం అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శిశు సంరక్షణ, తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. పెగడపల్లి ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, కాలానుగుణ వ్యాధుల నివారణపై సూచనలు చేశారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నరేష్, సీహెచ్ఓ సందీప్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్ పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త: బతికపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠ శాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా నాణ్యమైన యూనిఫామ్స్ అందిస్తోందని గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్ అన్నారు. గురువారం విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో అందుతున్న విద్య, మధ్యాహ్న భోజనం, ఇతర వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏకేపీ సీఏ సుమ, జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సమానత్వానికి, వీరోచిత పోరాటానికి ప్రతీకగా నిలిచిన చారిత్రక యోధుడు చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. గురువారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పేదల భూముల కోసం, భుక్తి కోసం ఆమె చేసిన పోరాటాలు చిరస్మరణీయమని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలులకు



నాల్గవ సంతానంగా జన్మించారని, 194044 మధ్య కాలంలో విశ్నూర్ దేశ్‌ముఖ్, రజాకర్ల అరాచకాలపై ఎదురు తిరిగి తెలంగాణ రైతాంగ పోరాటం చేసి విజయం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ కొనుగోళ్లు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ చివరి వారం నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారని తెలిపారు. లారీల కాంట్రాక్టర్లు తాము అగ్రిమెంట్ ప్రకారం వాహనాలు అందుబాటులో పెట్టేలా చూడాలని, అన్నిటికి జీపీఎస్ యంత్రాలు ఏర్పాటు చేసేలా చూడాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో కొత్త గన్ని సంచులు 10,83,500, పాత గన్ని సంచులు 2,60,000 ఉన్నాయని వెల్లడించారు. మిగతా కొనుగోళ్లకు అనుగుణంగా గన్ని సంచులు తెప్పించాలని సూచించారు. 4335 టార్పాలిన్లు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు 2, గ్రైన్ కాలిపర్స్ 270, తేమ యంత్రాలు 333, ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు 630, హస్క్ రిమూవర్లు 270, డ్రైయర్స్ 2 ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా మేరకు దాదాపు 2,40,000 మెట్రిక్ టన్నుల సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.



ఐకేపీ 136, పీఏసీఎస్ 96, డీసీఎంఎస్ 1, మెప్మా ఆధ్వర్యంలో 7 మొత్తం 236 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ , సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీసీఎస్ఓ బుచ్చిబాబు, డీఎం గోపాల్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు ఆలయంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్

సీఎం రేవంత్ ను కలిసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల,ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో వివిధ కారణాలవల్ల నిలిచిపోయిన 35.19 కోట్ల నిధులకు సంబంధించిన పనులకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ మేరకు కొండగట్టు లో వివిధ సాంకేతిక కారణాలతో నిలిచిన పనులు, చేపట్టాల్సిన నిర్మాణాల పై సీఎం రేవంత్ రెడ్డికి వివరించగానే ఆయన వెంటనే ఆమోదం తెలిపార న్నారు కొండగట్టు ఆలయానికి నిత్యం వేలాదిగా వచ్చే భక్తులకు రానున్న రోజుల్లో బ్రహ్మాండమైన సౌకర్యాలతో అంజన్న క్షేత్రం అభివృద్ధి చెందుతుందన్నారు, ఈ మేరకు పలు సాంకేతిక అభివృద్ధి పనుల ఫైల్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎంకు అంజన్న భక్తులు, నియోజకవర్గం ప్రజల తరఫున ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ టిటిడి సహకారంతో 35,19 కోట్ల నిధులు మంజూరై శంకుస్థాపన జరిగిన దీక్ష విరమణ మండపం భక్తుల కోసం 96 గదుల సత్రం తో పాటు వివిధ పనులు వివిధ సాంకేతిక కారణాలతో నిలిచిపోగా, స్పందించిన సీఎం పెండింగ్ పనులకు వెంటనే ఆమోదం తెలిపారని అన్నారు, ఇందులో భాగంగా, కొండగట్టులో 2000 మంది భక్తులు ఒకేసారి దీక్షను విరమించేలా అత్యాధునిక వసతులతో కూడిన దీక్షా విరమణ మండపం, దూర ప్రాంత ప్రయాణ భక్తుల సౌకర్యార్థం 96 గదులతో కూడిన సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారని పేర్కొన్నారు. త్వరలో వీటి టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేసి పనులను ప్రారంభించాల్సి ఉందన్నారు.



వెలిచాల గ్రామ పంచాయతీకి

ప్రతిష్టాత్మక ఐఎస్వో గుర్తింపు..

మంత్రి సీతక్క చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్ వీర్ల నర్సింగరావు,

అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కమిషనర్ దివ్య...



రామడుగు, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ పాలన లో పారదర్శకత, నాణ్యమై న ఈపంచాయతీ సేవలు, ప్రజల భాగస్వామ్యంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నందుకు గాను కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామ పంచాయతీకి అంతర్జాతీయ ప్రమాణాల గుర్తింపు సంస్థ నుంచి ప్రతిష్టాత్మక ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ లభించింది. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కచేతుల మీదుగా వెలిచాల గ్రామ పంచాయతీ సర్పంచ్ వీర్ల నర్సింగరావు, పాలకవర్గ సభ్యులు ఈ ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వేగవంతమైన, మెరుగైన డిజిటల్ సేవలు అందిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన వెలిచాల పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఇతర పంచాయతీలు కూడా వెలిచాల గ్రామాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు నాణ్యమైన సేవలం దించాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలోని వెలిచాల గ్రామానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య మాట్లాడుతూ గ్రామాల్లో ప్రామాణిక పరిపాలన, పౌర సంతృప్తిని పెంపొందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వెలిచాల పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఇస్రోలో సిరిసిల్ల తేజం!

వీఎస్ఎస్‌సీలో శిక్షణకు సిరిగిరి తేజస్విన్ వర్మ ఎంపిక

ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో ప్రతిభకు గుర్తింపు



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: దేశ అంతరిక్ష రంగంలో సరికొత్త రికార్డు లు సృష్టిస్తున్న ప్రతిష్ఠాత్మక భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో శిక్షణకు సిరిసిల్ల పట్టణానికి చెందిన యువకుడు ఎంపికయ్యారు. స్థానిక నేతన్నల గడ్డ నుంచి అంతరిక్ష పరిశో ధనల వైపు అడుగులు వేస్తూ సిరిగిరి తేజస్విన్ వర్మ అరుదైన అవకాశం దక్కించుకున్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్‌సీ)లో ఏరోస్పేస్ ఇంజినీర్‌గా శిక్షణ పొందేందుకు ఎంపిక కాగా, ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని (ఆఫర్ లెటర్) సంస్థ అధికారులు ఆయనకు అందజేశారు. తేజస్విన్ వర్మ ఉన్నత విద్యను చెన్నైలోని ప్రముఖ ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో పూర్తి చేశారు. అక్కడ ఏరోనాటికల్/ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంజినీరింగ్ పూర్తయిన తర్వాత పరిశోధనా రంగం వైపు దృష్టి సారించిన ఆయన, కఠినమైన వడపోతను అధిగమించి ఇస్రో ఆధ్వర్యంలోని వీఎస్ఎస్‌సీలో చోటు దక్కించుకున్నారు. రాకెట్ ప్రయోగాలు, శాటిలైట్ లాంచర్ల రూపకల్పనలో కీలక భూమిక పోషించే ఈ కేంద్రంలో ప్రవేశం లభించడం ఆయన కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచింది. తేజస్విన్ వర్మ భవిష్యత్తులో అంతరిక్ష రంగంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుని, దేశానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్వయంకృషితో ముందడుగు వేసిన ఆయన విజయం స్థానిక యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని పట్టణ ప్రముఖులు అభినందించారు.



ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం

జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా 80 ఎకరాల్లో మొక్కల నాట్లు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా జిల్లాలో మొత్తం 80 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ మొక్కల నాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గట్టు సింగారం గ్రామంలో దుగ్గెంపూడి రవీందర్ రెడ్డికి చెందిన 20 ఎకరాల పొలంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, నీటి కొరత నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఆయిల్‌పామ్ సాగు మంచి ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ఉద్యా న శాఖ ద్వారా మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్, అంతర పంటలు, తోట నిర్వ హణకు సబ్సిడీతో పాటు సాంకేతిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆయిల్ కెమ్ కంపెనీ ముఖ్య కార్యని ర్వహణాధికారి కేశు కళ్యాణ్కర్, ఉద్యాన శాఖ అధికారి ఎస్. మహేష్, ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలలో డీజే లను నిషేధించాలి

మల్యాల, ప్రభాతవార్త:

వినాయక చవితి ఉత్సవాలకు డీజే లను వినియోగించకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని మల్యాల తాజా మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్ కోరారు, డీజేల వల్ల ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు లోన వుతున్నారని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు డీజే చప్పుడుల వల్ల అనేక అవస్థలు పడుతున్నారని, ఈ సౌండ్ వల్ల అనేక చోట్ల మరణాలు కూడా సంభవించిన దృష్ట్యా, ఇష్ట రీతిగా, అనుమతి లేకుండా డీజే సిస్టం లను నిర్వహించకుండా పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు,

1996 బ్యాచ్ పోలీస్ మిత్రుల ఓదార్యం....లక్ష రూపాయల ఆత్మీయ ఆర్థిక సాయం

చిగురుమామిడి, ప్రభాత వార్త :గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయిన గీకురు రవీందర్ 1996 సంవత్సరంలో కానిస్టేబుల్ గా మాతో పాటే నియమితులై అప్పటినుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని ట్రైనింగ్ సెంటర్ లో కూడా మొత్తం బృందానికి నాయకత్వం వహించినాడు. అలాగే పోలీస్ ఉద్యోగంలో సిరిసిల్లలో పోస్టింగ్ నిర్వహించి తర్వాత తనకు రాజకీయాలపై ఉన్న వ్యామోహంతో తన ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి తన స్వంత మండలం అయిన చిగురుమామిడిలో సర్పంచ్ గా, జడ్పీటిసిగా ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పని చేసినాడు. అతను చనిపోవడం మాకు, అతని కుటుంబానికి, చిగురుమామిడి మండల ప్రజలకు తీరని లోటు అని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.గతంలో మేము గీకురు రవీందర్ ప్రోద్బలంతో ఒక సంఘంగా ఏర్పడి ప్రతినెల కొంత మొత్తాన్ని పొదుపు చేస్తూ ఏదైనా శుభకార్యాలకు కానీ లేదా ఎవరైనా గీకురు రవీందర్ లాగా హఠాత్ మరణం చెందిన మిత్రుల కుటుంబాలకు కొంత మొత్తాన్ని వారి వారి కుటుంబాలకు అందజేస్తున్నాం అని అన్నారు. అందులో భాగంగానే గురువారం మా బ్యాచ్ మిత్రులం ఒక లక్ష రూపాయల నగదును రవీందర్ కుటుంబ సభ్యులకు అందించనైనదని అన్నారు. భవిష్యత్తులో కూడా అతనికి ఉన్న ఇద్దరు పిల్లల భవిష్యత్తు విషయంలో కూడా మేము మా బ్యాచ్ తరపున ఎటువంటి



సహాయం అయినా అందించటానికి సిద్ధంగా ఉన్నాం అని 1996 సంవత్సర కానిస్టేబుల్ బ్యాచ్ మిత్రులు అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించిన కానిస్టేబుల్స్ 1996 బ్యాచ్ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు వావిలాల మల్లారెడ్డి సభ్యులు గుండా కృష్ణ కుమార్, పుప్పాల శ్రీనివాస్, శంకర్ రెడ్డి, ముత్యాల బ్రహ్మయ్య, కనుకయ్య, దామోదర్ రెడ్డి, కాంతారావు, సదాచారి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్ గా చిటుమల్ల రవీందర్

చిగురుమామిడి, ప్రభాత వార్త:ఎట్టకేలకు చిగురుమామిడి మండల సింగిల్ విండో నూతన చైర్మన్ గా చిటుమల్ల రవీందర్ నియామకం అయినట్లు తెలంగాణ ప్రభుత్వం ఏపీసి ప్రభుత్వ కార్యదర్శి కే సురేంద్ర మోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. చైర్మన్ తో పాటు 12మంది డైరెక్టర్లను కూడా నియమించారు. వీరిలో చాడ మహిపాల్ రెడ్డి (రేకొండ), పోటు మల్లారెడ్డి (చిగురుమామిడి), బెజ్జంకి భాగ్య (చిగురుమామిడి), పచ్చిమట్ల లక్ష్మి (ముదిమాణిక్యం), కుతాటి తిరుపతి (బొమ్మనపల్లి), శ్రీరామోజు రాజకుమార్ (సుందరగిరి), చింతపూల సాయన్న (ఇందుర్తి), కనగండ్ల శ్రీనివాస్ (కొండాపూర్), చిట్యాల బాల్ రెడ్డి (అంటకాలపల్లి), మర్రి శ్రీనివాస్ (ముల్కనూర్), పిల్లి కొమురయ్య (నవాబుపేట), బొమ్మగాని పర్శరాములు (గాగిరెడ్డిపల్లి)లను నియమించారు. గతం లో సింగిల్ విండో ఎన్నికల పద్ధతి ద్వారా మాత్రమే చైర్మన్, డైరెక్టర్లను సభ్యత్వం కలిగిన రైతుల ఓట్ల ద్వారా ఎన్నుకోబడేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.



గంగిపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త: మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ వాల ప్రదీప్ రావు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రదీప్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం స్మార్ట్ రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని తెలిపారు. స్కానర్ ద్వారా రేషన్ పొందే ప్రక్రియ సులభతరం అవుతుందని, రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. చిన్న పరిణామాలు ఉండే కార్డుతో ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముక్కెర సతీష్ కుమార్, రావుల శ్రీనివాస్ గౌడ్, ములకల జ్యోతి రమేష్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, జిపిఓ రమేష్, రేషన్ డీలర్లు తాళ్లపల్లి శ్రీకాంత్, కాశిడి రాజు, మూల లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.
విద్యార్థులలో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించాలి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా.పీ.కిషన్ కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, సమస్యలను ఎదుర్కొనే శక్తిని పెంపొందించాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు, సైకియాట్రిస్ట్ డా.పొరండ్ల కిషన్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సైన్స్ వింగ్ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి, విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భావోద్వేగ సమస్యలను నిరక్ష్యం చేయకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, నిపుణుల సహాయం పొందడం, యువతకు సానుకూలమైన, సహాయక వాతావరణాన్ని కల్పించడం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులకు బట్ట సంచులను పంపిణీ చేసి, కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాన్ని శ్రీరాముల శ్రీనివాస్, సింగమ రాజు లు సమన్వయం చేయగా, క్లబ్ కార్యదర్శి బట్టు వినోద్ పటేల్, కోశాధికారి మేతుకు కె.చైతన్య, జాయింట్ సెక్రటరీ ఐతా సూరజ్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులలో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించాలి

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా.పీ.కిషన్



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత, సమస్యలను ఎదుర్కొనే శక్తిని పెంపొందించాలని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు, సైకియాట్రిస్ట్ డా.పొరండ్ల కిషన్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సైన్స్ వింగ్ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి, విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భావోద్వేగ సమస్యలను నిరక్ష్యం చేయకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, నిపుణుల సహాయం పొందడం, యువతకు సానుకూలమైన, సహాయక వాతావరణాన్ని కల్పించడం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులకు బట్ట సంచులను పంపిణీ చేసి, కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాన్ని శ్రీరాముల శ్రీనివాస్, సింగమ రాజు లు సమన్వయం చేయగా, క్లబ్ కార్యదర్శి బట్టు వినోద్ పటేల్, కోశాధికారి మేతుకు కె.చైతన్య, జాయింట్ సెక్రటరీ ఐతా సూరజ్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మెతో 4 రోజులు బ్యాంకింగ్ కు అంతరాయం

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త : వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బ్యాంక్ సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపు కారణంగా సెప్టెంబర్ నేటి నుంచి వరుసగా నాలుగు రోజులపాటు దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులలో బ్యాంకింగ్ సేవలు నిలిచిపోనున్నాయి. వారానికి ఐదు రోజుల పని విధానం అమలులో జాప్యం, పనితీరు ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకాలపై భిన్నాభిప్రాయాలు, పెన్షన్ సంబంధిత సమస్యలతో సహా అనేక ఇతర పెండింగ్ డిమాండ్ ల విషయంలో యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్బీయూ) దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మె శుక్రవారం ఉండగా, తర్వాత 2వ శనివారం, ఆదివారం, తదుపరి రోజు గణేష్ చతుర్థి సెలవు దినం ఉంటుంది. ప్రతిపాదిత సమ్మె సమయంలో ముఖ్యమైన లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని, యుపిఐ చెల్లింపులు, మొబైల్ బ్యాంకింగ్,



ఇంటర్నెట్ బ్యాంకింగ్, అందుబాటులో ఉన్న ఇతర సేవలను ఉపయోగించుకోవాలని పలు బ్యాంక్ లు తమ వినియోగదారులకు సూచించాయి. కరీంనగర్ పట్టణంలోని జాతీయ బ్యాంకులు, ఆర్ఆర్బిలు, డిసిసిబిలు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించాయి. ఈ ర్యాలీలు ఆయా బ్యాంకు శాఖల నుండి ప్రారంభమై ఇందిరా చౌక్‌కు చేరుకుని, అనంతరం యుబిఐ ఆర్‌టిసి బస్ స్టేషన్ కాంప్లెక్స్ బ్రాంచ్ వద్ద కలుస్తాయని, అక్కడ సమావేశం నిర్వహించబడుతుందని బ్యాంక్ ఉద్యోగుల సంఘాల నాయకులు తెలిపారు.

రాష్ట్రస్థాయి యోగ పోటీల ఏర్పాట్లు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :ఈనెల 11,12 న కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో జరుగు 13వ రాష్ట్ర స్థాయి యోగాసనా స్పోర్ట్స్ చాంపియన్షిప్ ఏర్పాట్లను సమీక్షించిన తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్ మాజీ మేయర్ సర్దార్ రవిందర్ సింగ్ రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి దాదాపుగా 900 మంది బాల బాలికలు పాల్గొంటున్నట్లుగా తెలుపుతూ ఈ పోటీలలో తగు జాగ్రత్తలు వసతి సౌకర్యాలు భోజన సౌకర్యాలు ఆల్ఫోర్స్ టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు ఉదయము రేపు ఉదయం 11 గంటలకు స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆల్ ఫోర్స్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి రాష్ట్ర యోగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి వై ఎఫ్ ఐ ఉపాధ్యక్షులు జాల మనోహర్ తదితరులతో ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఏర్పాట్లలో జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సిద్ధారెడ్డి కార్యదర్శి గుంటి రామకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గోపాల్ జిల్లా అసోసియేషన్ సభ్యులు సిహెచ్ ప్రశాంత్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం...

.అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరీ విముక్తి కోసం, గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లోని ఆ మహానీ యురాలు విగ్రహానికి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాల్వ మల్లేశం, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూస్వామ్య దోపిడీ, నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచి పేదలు, బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ ఆదర్శనీయమని పేర్కొన్నారు.అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, హక్కుల కోసం పోరాడే సంకల్పం, సమాజ శ్రేయస్సు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపసర్పంచుల కార్యవర్గ ఉపాధ్యక్షుడిగా చేపూరి వెంకటేశ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త రాష్ట్ర ఉపసర్పంచుల అధ్యక్షుడు బోట్ల కార్తిక్ ఆధ్వర్యంలో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉపసర్పంచుల కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తడగొండ గ్రామ ఉపసర్పంచ్ చేపూరి వెంకటేశ్ జిల్లా ఉపసర్పంచుల కార్యవర్గ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.యువకుడిగా గ్రామాభివృద్ధి పట్ల ఆసక్తితో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తున్న చేపూరి వెంకటేశ్ను జిల్లా కార్యవర్గంలో కీలక బాధ్యతకు ఎంపిక చేయడం పట్ల పలువురు ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఉపసర్పంచుల అధ్యక్షుడు బోట్ల కార్తిక్తో పాటు జిల్లా



ఉపసర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉపసర్పంచుల సమస్యలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి, వారి హక్కులు, గౌరవం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.యువతకు ప్రాతినిధ్యం వహిస్తూ జిల్లా స్థాయిలో బాధ్యత చేపట్టిన వెంకటేశ్కు తడగొండ గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచులు అభ

వేగవంతమైన భూముల రీసర్వే

:కలెక్టరు ఆదేశాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పురోగతి

వేములవాడ రూరల్ మినహా మిగిలిన అన్ని మండలాల్లో ముమ్మరంగా భూ భారతి సర్వే

వేములవాడ ప్రభాతవార్త రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు, వేములవాడ రూరల్ మండలం మినహా జిల్లాలోని మిగిలిన అన్ని మండలాల్లో భూముల రీసర్వే (భూ భారతి) ప్రక్రియ ప్రస్తుతం అత్యంత వేగంగా, పకడ్బందీగా ముందుకు సాగుతోంది. సెప్టెంబర్ 1న కలెక్టరేట్లో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులు నిరంతర పర్యవేక్షణతో పనులను వేగవంతం చేశారు.జిల్లా పరిధిలోని మండలాల్లో ఏయే గ్రామాల్లో రీసర్వే పనులు విజయవంతంగా పూర్తయ్యాయి, ఇంకా ఏ గ్రామాల్లో ప్రక్రియ లైవ్లో సాగుతోంది మరియు ఏవైనా సాంకేతిక కారణాల వల్ల ఏ గ్రామాలను ప్రస్తుతానికి వదిలివేశారు అనే అంశాలపై సమగ్ర నివేదికల తయారీ ముమ్మరంగా సాగుతోంది.రోవర్ టెక్నాలజీతో కచ్చితమైన సరిహద్దుల నిర్ధారభూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అత్యాధునిక రోవర్ సాంకేతికత ద్వారా ఈ రీసర్వేను నిర్వహిస్తున్నారు. అధికారులు ఆయా మండలాల పరిధిలోని సర్వే నంబర్ల వారీగా సరిహద్దులను డిజిటలైజ్ చేస్తూ, ప్రతి కమతానికి ప్రత్యేక గుర్తింపు నంబర్ కేటాయించే పనుల్లో నిమగ్నమయ్యారు.వేములవాడ రూరల్ మండలంలో రీ సర్వే జాప్యము ఎందుకు?వేములవాడ రూరల్ మండలంలో భూముల రీ సర్వే ప్రక్రియ జాప్యం కావడానికి రైతుల మధ్య ఉన్న సరిహద్దు (గెట్టు) వివాదాలు, పాత భూ రికార్డులు సరిగా అందుబాటులో లేకపోవడం ప్రధాన



కారణాలుగా మారాయి. వీటితో పాటు కొన్ని ప్రాంతాల్లో అత్యాధునిక రోవర్ పరికరాల సాంకేతిక సమస్యలు, క్షేత్రస్థాయి సిబ్బంది కొరత మరియు కోర్టు వివాదాల్లో ఉన్న భూములను పరిశీలించడానికి అదనపు సమయం పడుతుండటంతో సర్వే మందకొడిగా సాగుతోంది. ఈ అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించి సర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మిగిలిన 12 మండలాలపై ప్రత్యేక దృష్టిఅధికారిక జిల్లా వెబ్సైట్ సమాచారం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 13 మండలాలు ఉండగా, వేములవాడ మినహా మిగిలిన 12 మండలాల్లో (వేములవాడ ,బోయినపల్లి, చందుర్తి, ఇల్లంతకుంట, గంభీరావుపేట, కోనరావుపేట, ముస్తాబాద్, రుద్రంగి, తంగళ్ళపల్లి, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట) ఈ సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ గ్రామాల్లో సాగుతున్న సర్వేపై స్థానిక రైతులు, భూ యజమానుల నుంచి సేకరించిన అభ్యంతరాలు, క్లెయిమ్లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ రికార్డులను పారదర్శకంగా అప్డేట్ చేయాలని ఉన్నతాధికారులు తహసీల్దార్లను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు జరగకుండా, అత్యంత పకడ్బందీగా ఈ భారీ భూ సర్వే ప్రక్రియను పూర్తి చేయడమే లక్ష్యంగా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అడుగులు వేస్తోంది.

ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:

పుల్కం రాజు

వేములవాడ ప్రభాతవార్త: చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని వేములవాడ చెక్కపల్లి బస్టాండ్ వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అన్యాయానికి, భూస్వామ్య దౌర్జన్యాలకు ఎదురొడ్డి పోరాడిన



ఐలమ్మ త్యాగం చిరస్మరణీయమన్నారు. ఆమె ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

'బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయినపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి శ్రీ శరత్ బాబు ఎంపీడీవో శ్రీధర్ , సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ , ఏఎంసీ చైర్మన్ యెలేశ్ యాదవ్ , మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.సమావేశంలో మండలంలోని వివిధ శాఖల ద్వారా చేపడుతున్న



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీకి వినతి పత్రం

అందజేత వినతి పత్రం అందజేసిన బోయిన్ పల్లి బి ఆర్ ఎస్ నేతలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ నేతలు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ కి బోయిన్ పల్లి మండలం లో అక్రమ కేసులు పోలీసులు నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ వినతి పత్రం అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ నేతలపై అక్రమ కేసులను ఆపాలని విచారణ జరిపి వాస్తవాలను తెలుసుకొని బాధితులకు న్యాయం చేయాలని ,ఎస్పీని కోరినట్లు మండల అధ్యక్షులు



కత్తెరపాక కొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలిమండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్.



రుద్రంగి ప్రభాత వార్త: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం రుద్రంగిమండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ సర్పంచ్లు, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంబంధిఅధికారులు ప్రగతి నివేదికను సభకు వివరించారు. మానాల, గిరిజనతండాలో విద్యుత్ శాఖ అధికారులు స్పందించడం లేదని, విద్యుత్ శాఖ అధికారులనునిజామాబాద్ నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాకు మార్పు చేయాలని గిరిజన సర్పంచ్ల సభలో తెలిపారు. గతంలో లాగా పోడు రైతులకు యూరియా ఇవ్వలని,పంటలు కొనుగోలు చేయాలని గిరిజన రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎంపీడీఓ నటరాజ్, సర్పంచ్లు, మండఅధికారులు పాల్గొన్నారు.

కరెంటు కోతలతో లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలి



సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం

.రుద్రంగి ప్రభాత వార్త :కరెంటు కోతలతో లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం అన్నారు. పంటలు కాపాడుకునేందుకునాణ్యమైన విద్యుత్ అందించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి ఆధ్వర్యంలో గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వర్కౌతులతో కలిసి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, రైతులు మాట్లాడుతూ నిత్యంకరెంటు కోతలతో బోర్లలో నీరు ఉన్నప్పటికి పొలాలకు నాణ్యమైన విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయన్నారు. కరెంటు కోతలతో బోర్లుకాలిపోవడంతో రైతులకు అదనపు భారం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి రుద్రంగి సబ్ స్టేషన్లో మరమ్మత్తులు చేసి నాణ్యమైన 24 గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు కరెంటు కోతలతో పంటలు ఎండిపోయినట్టపోతున్న రైతులకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి కనీసం రోజుకు 6 గంటలు కూడా నాణ్యమైన కరెంటు ఇవ్వడంలేదన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సొంత గ్రామంలో కరెంటు కోతలు ఉంటే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు ఇవ్వమని ముందేచెబితే పంటలు వేసేవాళ్ళం కాదన్నారు. పంటలకు యూరియా అందక, కరెంటు కోతలతో రైతులు గోసపడుతున్నారన్నారు. చేతికచ్చిన పంటనుకాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక ఎస్ఐ ఫోన్ చేస్తేనే విద్యుత్శాఖ అధికారులు స్పందించడం లేదని సామాన్య రైతులుపరిస్థితి ఎలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంటు అందించామని, కేసీఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరువ తీసుకొని తన స్వంత గ్రామంలో రైతులకు నాణ్యమైన కరెంటు అందించాలని కోరారు.రైతులకు నాణ్యమైన కరెంటు ఇవ్వకుంటే రానున్న రోజుల్లో అన్ని కుల సంఘాలతో కలిసి భారీ నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. నాణ్యమైకరెంటు ఇస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలపడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు మాలోత్ రాందాస్, బుర్ర శంకర్ గౌడ్,నరహరినాయక్, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, కంటె రెడ్డి, నాయిని రాజేశం, బోయిని చంద్రయ్య, ఉప్పులూటి గణేష్, చెప్యాల గణేష్, దుర్భవి, లక్కాకుల రమేష్, కాదాసు లక్ష్మణ్, దయ్యాల నారాయణ, ఏనుగు రాజు, దయ్యాల పెద్దులు సింగారపు గంగారెడ్డి, తర్రె గంగారెడ్డి, మహేందర్, మల్లేశం,గంగాధర్, తిరుపతి, నరేష్, కొండయ్య, స్వామిలతో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

..మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

;వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.జమ్మికుంట పట్టణంలో గురువారం చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక అని కొనియాడారు. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు కొలుగూరి సురేష్,ఫిరోజ్, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్ రజక సంఘం అధ్యక్షులు వరంగంటి సదానందం,బూరుగుపల్లి రాము,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

..వావిలాలలో...చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలనిజమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలోచాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి



చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ గౌడ్, నగరం,నాగారం, పాపక్కపల్లి గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి ఓదెలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. ..సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో...
సిపిఎం పార్టీ జమ్మికుంట మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్,సిపిఎం పార్టీ జమ్మికుంట టౌన్ కార్యదర్శి దండిగారి సతీష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వారు మాట్లాడుతూభూమి కోసం,భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సైతాంగ సాయుధ పోరాటంలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన గొప్ప మహిళా యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారుతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ఆమె పటిమ మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, గోపాల్, రెడ్డి, సందీప్, అన్వేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి

సీఐ నవీన్

కమలాపూర్: ప్రభాత వార్త.

వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని కమలాపూర్ సీఐ నవీన్ సూచించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు.గణేష్ మండపాల్లో విద్యుత్ వైరింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సరైన ఎర్తింగ్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టమ్స్ పూర్తిగా నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపర చర్యలు తప్పవని



హెచ్చరించారు.ప్రతి మండపంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, పరావరణాన్ని దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే విని యోగించాలని సూచించారు. ఊరేగింపులు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు .నిమజ్జన సమయంలో పోలీసులు సూచించిన మార్గాల్లోనే వెళ్లాలని, లోతైన నీటిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ నవీన్ కోరారు.

బిఆర్ఎస్వీ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

..జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తారని భయంతో బిఆర్ఎస్ నాయకులను గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకి అక్రమంగా అరెస్టు చేసి జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గానీ, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గానీ, ఎమ్మెల్యే గానీ ఎలాంటి కార్యక్రమానికి పిలుపునివ్వకపోయినా బిఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య రేవంత్ రెడ్డి పరిపాలన చేతకాక ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను నొక్కడం అరెస్టు చేయడం అంటే పిరికిపంద చర్య అన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు స్కూటీలు, నిరుద్యోగభృతి, రెండు లక్షల ఉద్యోగాలు, ఇంటర్ పాస్ అయితే 10000, డిగ్రీ పాస్ అయితే 20,000 కేటగిరీని బట్టి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, అలాగే అన్ని వర్గాల ప్రజలకు



మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను 100 వంద రోజులలో నెరవేరుస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి1000 రోజులు గడుస్తున్న నెరవేర్చక పోగా ప్రభుత్వం ఫెయిల్ అయిపోయిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అరెస్టు చేసి ప్రతిపక్ష హోదాను ఉద్యమాలను అణచివేయలేరని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులను తెలంగాణలో తిరగనివ్వకుండా చేస్తామని, హామీలు నెరవేరే వరకు మా పోరాటం ఆగదని కొమ్ము నరేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు నల్లగాశ హరీష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

హుజురాబాద్ కాంగ్రెస్ సేవాదళ్ నూతన అధ్యక్షుల నియామకం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో సేవాదళ్ నూతన అధ్యక్షుల నియామకాలను చేపట్టారు. ఇందులో భాగంగా హుజురాబాద్ టౌన్ ప్రెసిడెంట్‌గా రాచర్ల రాజ్ కుమార్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్‌గా మేకల మల్లేశంలను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ అధ్యక్షులు... నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబుకు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మేకల తిరుపతి, సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, కౌన్సిలర్లు సొల్లు బాబు, ఖాలీద్, బొరగాల మొగిలి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు మొలుగురి సదానందం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



24వ వార్డులో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం..



.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

;జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) మాట్లాడుతూ వార్డు ప్రజలు కాకుండా పట్టణ పరిధిలోని ఎవరైనా ఈ యొక్క క్యాంప్ లో పరీక్షలు చేయించుకోవచ్చునని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు. ఎయిడ్స్ బారిన పడినవారిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం ఈ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి రాము,డాక్టర్ మొహోన్నత, సూపర్వైజర్ సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం మంజుల,రజిత, ఆశ వర్కర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ కాంగ్రెస్ సేవాదళ్ నూతన అధ్యక్షుల నియామకం



హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో సేవాదళ్ నూతన అధ్యక్షుల నియామకాలను చేపట్టారు. ఇందులో భాగంగా హుజురాబాద్ టౌన్ ప్రెసిడెంట్‌గా రాచర్ల రాజ్ కుమార్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్‌గా మేకల మల్లేశంలను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ అధ్యక్షులు... నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబుకు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మేకల తిరుపతి, సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, కౌన్సిలర్లు సొల్లు బాబు, ఖాలీద్, బొరగాల మొగిలి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు మొలుగురి సదానందం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.